ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Dialy Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
క్యాజువల్, 249 సెం.మీ. వరకు సెం.మీ. రు 4-00
కంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు 3-00
కంపెనీ టెండరు కోర్టునోటీసులు „ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. రు 4-00
ప్యానల్స్: క్యాజువల్ రు 30/-
కంట్రాక్టు 120 ప్యానల్స్ - 12 నెలలు రు 25/-
(సర్‌ఛార్జి 10% అదనం)
వివరాలకు:- అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

112632

సంపుటి : 12 సంచిక 180 * సికింద్రాబాద్ 3—4—1972 సోమవారం * 6 పేజీలు : 16 పైసలు (Inclusive of Excise Duty)

వివాహాలకు కొత్త స్టాకు వచ్చింది
బనారస్, ధర్మవరం, కంచి, కాశ్మీర్ సిల్కు
చీరెలు
బూల్ చంద్ అండ్ కంపెని
అబిడ్ రోడ్ హైదరాబాద్ ఫోన్ 41233
(Khan & Sons)

పంటలకు నీటి కొరతపై రాష్ట్ర ప్రభుత్వ నాయకులతో కె.ఎల్.రావు చర్చలు

తుంగభద్ర బోర్డు చైర్మన్‌తో కూడా సమాలోచనలు: నేడే విధాన సభలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పడిన తీవ్రమైన నీటి ఎద్దడి విద్యుచ్ఛక్తి కొరత గురించి ఢిల్లీ నుండి నేడిక్కడికి వచ్చిన కేంద్ర ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ కె. ఎల్. రావు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. నరసారెడ్డితో చర్చలు జరిపారు.

నాగార్జునసాగర్‌లో నీటి కొరతగురించి స్వయంగా పరిశీలించడానికై వచ్చిన తుంగభద్ర బోర్డు చైర్మన్ శ్రీ బి. ఎస్. బన్సాల్‌తో కూడా డాక్టర్ కె. ఎల్. రావు చర్చలు జరిపారు. పబ్లిక్ వర్క్సు, ఇరిగేషన్ శాఖ ప్రధానాధికారులతో కూడా ఆయన చర్చలు జరిపారు.

నాగార్జునసాగర్ క్రింద, కృష్ణా డెల్టాలోను ఆరు లక్షల ఎకరాల మేరలో నీరు అందక పంటలు మాడిపోతున్నవి. అసాధారణ పరిస్థితి 15 రోజులపాటు తుంగభద్ర రిజర్వాయర్ నుండి నీటిసరఫరాకు మెనూరు ప్రభుత్వ నిరాకరణ ఫలితంగా కోట్ల కొలది రూపాయల పంటలు చేతికిరాకుండా పోయే దుస్థితి గురించి నేడు ఇక్కడ అత్యున్నతసాయిలో చర్చలు జరిగినవి.

చర్చల ఫలితం గురించి వెల్లడించడానికి డాక్టర్ కె. ఎల్. రావు, పి. వి. నరసింహారావు నిరాకరించారు.

నేడు జరిగిన చర్చలపై రేపు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రకటన చేయడం సంభవం.

ఈ చర్చలు అంతుపోకుండా లేకుండా కొనసాగించడానికి వీల్లేనవికాదనీ, ఏదో వెంటనే చెయ్యాలని డాక్టర్ కె. ఎల్. రావు అన్నారు.

వియత్నామ్‌లోని విదేశీసేనల నిష్క్రమణకు బంగ్లాదేశ్ సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

వియత్నామ్‌నుండి విదేశీసేనలు పూర్తిగా వైదొలగాలని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అబ్దుస్‌సమద్ ప్రకటించారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వియత్నామ్ ప్రజల పోరాటంపట్ల ఆయన సంఘీభావం ప్రకటించారు.

భారత-సింహళం ఆర్థిక సహకారంపై 5 వ తేదీన చర్చలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

ఆర్థిక సహకారంపై సింహళ-భారత సంయుక్తాధికార కమిటీ సమావేశం ఈ నెల 5 వ తేదీ నుండి జరుగుతుంది.

మృతవీరుల దినం జరపాలని ఆంధ్ర ఎన్.జి.వో.ల నిర్ణయం

హైదరాబాద్ ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

గత సంవత్సరం తిరుపతిలో పోలీసు కాల్పులలో మరణించిన ఇద్దరు ఉద్యోగుల సంస్మరణకై వచ్చేనెల 12వ తేదీన మృతవీరులదినం జరుపాలని ఆంధ్ర ఎన్ జి వో సంఘం నిర్ణయించినది.

బంగ్లాదేశ్ మొదటి పంచవర్ష ప్రణాళిక త్వరలో ప్రకటన

ఢాకా, ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ తొలి పంచవర్ష ప్రణాళికను ప్రణాళికా సంఘం రూపొందిస్తున్నదనీ, ప్రణాళిక ముసాయిదాను త్వరలో ప్రకటిస్తారని బంగ్లాదేశ్ పరిశ్రమలశాఖ మంత్రి సూరుల్ ఇస్లామ్ నిన్న ఢాకాలో జరిగిన వాణిజ్యమిత్ర ... ప్రధానాధికారుల సమావేశంలో చెప్పారని బంగ్లాదేశ్ రేడియో ప్రకటించినది.

మింటాఫ్‌కు పెకింగ్‌లో స్వాగతం

టోక్యో ఏప్రిల్ 2 (ఏ పి)

మాల్టా ప్రధాని డొమినిక్ మింటాఫ్‌కు నేడు పెకింగ్‌లో చైనా ప్రధాని చౌఎన్‌లైతో పాటు వేలాది చైనీయులు స్వాగతం చెప్పారు.

మాల్టా ప్రధానికి ఘన స్వాగతం ఇచ్చేందుకు మాల్టా ప్రజలపట్ల మైత్రీ భావంతో వేలాది చైనీయులు విమానాశ్రయంవద్ద చేరినట్లు నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

మహారాష్ట్రలో పూర్తిగా మద్యనిషేధం రద్దుకు పి. సి. సి. విముఖత

బొంబాయి ఏప్రిల్ 2 (పి టి ఐ)

మహారాష్ట్రలో మద్యనిషేధం రద్దుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు విముఖత వ్యక్తం చేసినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ ఇక్బాల్‌గయా విలేఖరులకు తెలిపారు.

దూరదృష్టిలేని బోర్డు విధానాలే విద్యుచ్ఛక్తి కొరతకు కారణం
ఇద్దరు సూపరింటెండింగ్ ఇంజనీర్ల విమర్శ

విశాఖపట్నం ఏప్రిల్ 2 (పి టి ఐ)

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడడానికి కారణం 1966లో విద్యుచ్ఛక్తి బోర్డు నిర్వహణ బాధ్యతలను ఇంజనీర్లకు కాక అడ్మినిస్ట్రేటర్లకు అప్పగించిన అనాలోచిత చర్య పర్యవసానమని హైడెల్ ప్రాజెక్టులలో పనిచేసిన ఇద్దరు సూపరింటెండింగ్ ఇంజనీరు అభిప్రాయ పడ్డారు.

పథకాల అమలుపై ఇంజనీర్లకూ పాలనాధికార్లకూ మధ్య ఘర్షణ సాగినదని విద్యుచ్ఛక్తిబోర్డు నీటి పారుదలకి సంబంధించిన పెద్దపథకాలను మరుగున పడవేసి అల్పసమస్యలమీద మాత్రమే దృష్టి కేంద్రీకరించినదని వారన్నారు.

అప్పటి బోర్డుచైర్మన్ శ్రీ సి నరసింహం ఇంజనీరుసలహాను పెడచెవిని పెట్టడం 10మెగావాట్లవిద్యుచ్ఛక్తి సరఫరాచేసే విజయవాడ విశాఖపట్నం థర్మల్ స్టేషన్లను ఎత్తివేసారని వారు చెప్పారు. విశాఖపట్నం థర్మల్ స్టేషన్ నగరంలోని వీధిదీపాలను కావలసిన విద్యుచ్ఛక్తి సరఫరా చేసేదని ఈరెండు థర్మల్ స్టేషన్లను అవసరం కోసం ఉపయోగించడానికి అట్టే ఉంచవలసిందని వారన్నారు.

రాష్ట్రాలకు అడ్వాన్సుల పరిమితి పెంపు అవకాశాల పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి టి ఐ)

ఈ నెల ఒకటవ తేదీ నుండి కేంద్ర ప్రభుత్వ అనుమతిని పొందకుండా ఓవర్ డ్రాఫులను తీసుకొనే అవకాశం రాష్ట్రాలకు లేకుండా చేసినందున అడ్వాన్సులను తీసుకొనడానికి సంబంధించిన నిబంధనలను సరళ పరచటానికి రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలోచిస్తున్నది.

ఆర్థికంగా బలహీనంగా ఉన్న రాష్ట్రాల అడ్వాన్సుల రూపంలో ఎక్కువ మొత్తాలను పొంద డానికి అవకాశాలను కల్పించి నందువల్ల ప్రణాళికేతర పథకాలకు తప్పక పడిన నిధులను పూరించుకొనడానికి లేక రాష్ట్ర వార్షిక ప్రణాళికల వనరుల సేకరణలో ఏర్పడిన కొరతల నివారణకు వీలవుతుంది.

కం దం సూచించే ఆర్థిక క్రమశిక్షణను అనుసరించడానికి రాష్ట్రాలుసమ్మతించాయి. వేతనాలు కరువు భత్యాలు పెంచడంవల్ల కొన్ని రాష్ట్రాల వ్యయభారం అధికంగా ఉన్నది.

గతంనెల ఆఖరువరకు ఇవ్వదలిన ఓవర్ డ్రాఫ్ట్‌లో 15 శాతాన్ని చెల్లించడానికి అన్ని రాష్ట్రాలు అంగీకరించాయి. మహా రాష్ట్ర పదిహేను శాతం కన్నా అధికం అనగా 13 కోట్ల రూపాయలను చెల్లించడానికి అంగీకరించినది.

1972 మార్చి నెల మధ్య వరకు వివిధ రాష్ట్రాలు కేంద్ర అనుమతి పొందకుండా తీసుకున్న ఓవర్ డ్రాఫ్ మొత్తం 4 0 కోట్లు ఈ నెల 2వ తేదీ వరకు గాని 1971-72 ఆర్థిక సంవత్సరాంతం వరకుగాని రాష్ట్రాల ఓవర్ డ్రాఫ్ మొత్తం ఎంతో నికరంగా తెల్లగలదు.

ప్రణాళికేతరమైన ఖర్చులో ఏర్పడిన లోటును భరించడానికి గత సంవత్సరం కేంద్రం ఎనిమిది రాష్ట్రాలకు 142 కోట్ల మేరకు ఓవర్ డ్రాఫ్టుకు అంగీకరించినది. ఆ ఎనిమిది రాష్ట్రాలు: జమ్మూ కాశ్మీర్ రాజస్థాన్ ఒరిస్సా, మైసూరు, ఉత్తరప్రదేశ్ కేరళ, మేఘాలయ 1972-73లో కూడా 130 కోట్ల రూపాయలను ఇట్టి సహాయానికై ప్రత్యేకించారు.

గత వారం ఆర్థిక ప్రణాళికా మంత్రులు జరిపిన చర్చలను పురస్కరించుకొని రాష్ట్రాలు ఎక్కువ మొత్తాలను అడ్వాన్సులుగా పొందే అవకాశాలను ఎలా పెంచవచ్చునో విషయం ఆలోచిస్తున్నది. నాగాలాండ్ మేఘాలయ, మణిపూర్ త్రిపుర మినహా 17 పెద్ద రాష్ట్రాలలో పది తాత్కాలిక ఒడిదుడుకులను ప్రతిపాదించాయి.

(మిగతా 2వ పేజీలో)

విశాఖపట్నంలో 2వేల మంది రేవు కార్మికుల సమ్మె

విశాఖపట్నం ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

రేవుపద్ధి కేంద్ర భద్రతాదళానికి కార్మికులకు మధ్య కలహం ఏర్పడిన ఫలితంగా నిన్న సుమారు 2వేల మంది డాక్ లేబర్ బోర్డుకు చెందిన కార్మికులు హఠాత్తుగా సమ్మె జరిపారు.

భద్రతాదళంవారు తమను కొట్టారని కార్మికులు ఆరోపించారు. అయితే మొదట కార్మికులే లగుపు పెట్టుకున్నారని భద్రతా దళం వారన్నారు.

వెంటనే విశాఖపట్నం రావలసిందిగా, మద్రాసులో ఉన్న భద్రతాదళం కమాండెంట్ ను రేవు అధికారులు కోరారు.

రేవు ప్రాంతంలో శాంతి పరిరక్షణకు చర్యలు గైకొన్నారు.

శ్రీనగర్‌కు రిటర్న్ టిక్కెట్టు ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

ఎయిర్ ఇండియన్ కాస్ మినహా మిగిలిన తరగతులలో శ్రీనగర్‌కు ప్రయాణానికి గాలు-రోడ్డు ప్రయాణ రిటర్న్ టిక్కెట్లు జారీ చేయాలని రైల్వేబోర్డు నిర్ణయించింది. మే 1 నుండి సెప్టెంబర్ 30 దాకా ఈ సౌకర్యం అమలులో ఉంటుంది.

యు. పి. సరిహద్దులో పంటలు దోపిడీ చేసే బీహారీముఠాపై కాల్పులు

లక్నో, ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

ఉత్తర ప్రదేశ్ బీహారి సరిహద్దులో బలియా జిల్లాలో గంగా నదీ తీరాన నేడు పైరు పంటల దోపిడీకి తలపడిన 2 వందల మందితో కూడిన బీహారీల గుంపును ఆ ప్రయత్నం నుండి నిరోధించడానికై సాయుధ పోలీసులు ఏడు లేక ఎనిమిది కాల్పులు జరిపినట్లు అలస్యంగా ఇక్కడికి అందిన వార్తలు తెలియజేశాయి.

వార్తా పత్రికల సంపాదకుల మహాసభ అధ్యక్షుడిగా ఆజాద్

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ. పి టి ఐ)

అఖిలభారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ అధ్యక్షుడిగా 'ఇండియన్ నేషన్' అధ్యక్షుడు శ్రీ టి ఎన్ ఆజాద్ ఎన్నికయ్యారు.

ఆయనతోపాటు నామినేషను వేసిన శ్రీయుతులు కుల్దీప్‌నాయర్ (స్టేట్స్‌మన్) రణవీర్‌సింగ్ (మిలాప్) ఎ జి-ఘోర (నాగపూర్ టైమ్సు) తమ అభ్యర్థిత్వాలను తరువాత ఉపసంహరించుకున్నారు.

తమిళనాడు లారీ యజమానుల సమ్మె విరమణ

మద్రాసు ఏప్రిల్ 2 (పి.టి ఐ)

తమిళనాడు లారీ యజమానుల ఒక రోజు సమ్మెను నేడు విరమించారు.

భారత-అఫ్గాన్ల మధ్య ఆర్థిక సహకారానికై కాబుల్‌లో చర్చలు

కాబుల్ ఏప్రిల్ 2 (యు.ఎన్ ఐ)

భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ అఫ్ఘాన్ ప్రధాని అబ్దుల్ జహీర్‌తో నిన్న చర్చలు జరిపారు.

స్వరణ్‌సింగ్ మాస్కో వెళుతూ మొన్న ఇక్కడికి వచ్చారు. ఖండాంతర ఉపఖండ పరిస్థితి భారత అఫ్ఘాన్ దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని గురించి స్వరణ్‌సింగ్ అఫ్ఘాన్ నాయకులతో చర్చలు జరిపారు.

అఫ్ఘాన్ ప్రధాని అబ్దుల్ జహీర్‌ను భారత విదేశాంగ మంత్రి కలుసుకున్నప్పుడు ఆయన వెంట కాబుల్‌లోని భారత రాయబారి కూడా ఉన్నారు. స్వరణ్‌సింగ్ నాదిర్‌షాసమాధిని దర్శించిపుష్పగుచ్ఛాన్ని సమర్పించారు. స్వరణ్‌సింగ్ గౌరవార్థం అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి మహ్మద్‌మూసా షఫీక్ విందు ఇచ్చారు. ఈ విందుకు అఫ్ఘాన్ మంత్రి మండలిసభ్యులు కొందరు, అధికారులు విదేశ రాయబారులు హాజరయినారు.

అఫ్ఘానిస్తాన్‌తో ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకొనడానికై భారత ఆర్థిక ప్రతినిధి వర్గం కూడా కాబుల్‌కు వచ్చింది. భారత అఫ్ఘాన్ దేశాలు చిరకాలంగా స్నేహసంబంధాలను కలిగిఉన్నాయి. ఉభయ దేశాల మధ్య జరిగే ఆర్థిక సంప్రదింపులలో భారత ప్రతినిధి వర్గానికి స్వరణ్‌సింగ్ అఫ్ఘాన్ ప్రతినిధి వర్గానికి అఫ్ఘాన్ ప్రణాళికా మంత్రి నాయకత్వం వహించారు.

మైమెన్‌సింగ్ జిల్లాలో తుఫాను బీభత్సంవల్ల 70మంది మృతి

ఢాకా ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

మైమెన్‌సింగ్ జిల్లాలో నేడు తుపాను బీభత్సంవల్ల దాదాపు 70 మంది మరణించారు. నాలుగువందల మంది తీవ్రంగా గాయపడ్డారు.

మైమెన్‌సింగ్ జిల్లాలో ఫూల్‌బారి ప్రాంతంమీదుగా గంటకు 240 కిలోమీటర్ల వేగంతో తుఫాను వీచినదనీ దీని ఫలితంగా వందలాది ఇళ్ళు కట్టడాలు నేలమట్టమయినాయనీ ఢాకానగరం పరిసర ప్రాంతాలలోకూడా నేడు ఉదయం పెద్ద ఎత్తున గాలివాన వచ్చినదని తెలిసినది. ఈ గాలివానవల్ల ఢాకా నగరంలో నేటి సాయంత్రం కార్యకలాపాలు స్తంభించినవి.

ఈ తుఫానువల్ల మైమెన్‌సింగ్ జిల్లాలో దాదాపు ఆరువేలళ్ళు నేలమట్టమయినాయనీ మరణించినవారిశవాలు ఇంకా లభిస్తున్నాయి కాబట్టి ఇప్పుడే మొత్తం లెక్క చెప్పడం సాధ్యంకాదని జిల్లా డిప్యూటీ కమిషనర్ చెప్పారు.

ఆసియా రక్షణ వ్యవస్థ ఏర్పాటుకై చర్చలు
మూడు రోజుల మకాంపై నేడు స్వరణ్‌సింగ్ మాస్కో రాక

మాస్కో, ఏప్రిల్ 2 (ఎ ఎఫ్ పి)

భారత విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ ఈ వారం సోవియట్ నాయకులతో జరిపే చర్చలలో ఆసియా సమిష్టి రక్షణ వ్యవస్థ ఏర్పాటును గురించి ప్రధానంగా చర్చించుతారని ఇక్కడ భారతీయ వర్గాలు సూచిస్తున్నాయి.

మూడు రోజుల మకాంపై భారత విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ రేపు ఇక్కడికి వస్తున్నారు. ఆయన సోవియట్ నాయకులతో భారత ఉపఖండంలోని పరిస్థితి భారత దేశానికి సోవియట్ నుండి లభించే సహాయం ఉభయ దేశాలకు సంబంధించిన అంశాలను చర్చించుతారు.

కితం నెల మాస్కోకు బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజీబుర్ రహమాన్, అఫ్ఘాన్ ప్రధాని అబ్దుల్ జహీర్; పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో వచ్చి వెళ్ళడం దృష్ట్యా, ఇప్పుడు భారత విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ జరుపనున్న చర్చలవల్ల భారత ఉపఖండంలోనిసమస్యల పరిష్కారానికి జరిగే కృషి సర్వాత్మకమైన దశకు చేరుకొనవచ్చని రాజకీయ పరిశీలకులు భావించుతున్నారు.

బంగ్లాదేశ్‌లో లఘు పరిశ్రమల అభివృద్ధికి యంత్రసామగ్రి సరఫరా
భారత ప్రతినిధి వర్గం హామీ

ఢాకా ఏప్రిల్ 2 (పి టి ఐ)

బంగ్లాదేశ్‌లో లఘు పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన యంత్ర సామగ్రిని విడిభాగాలనూ సరఫరా చేయుటానికి ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్న భారత లఘు పరిశ్రమల సంఘం ప్రాతినిధ్య వర్గం తన సంసిద్ధతను నేడిక్కడ వ్యక్తం చేసింది.

ఇండియా ప్రాబల్యాన్నిగానీ మరో దేశం పెత్తనాన్నిగానీ బెంగాలీలు సహించరు
ఢాకా బహిరంగసభలో మౌలానా భషానీ ప్రకటన

ఢాకా ఏప్రిల్ 2 (ఇ ఎన్ ఎ)

పాక్ పాలకుల ఉక్కు పిడికిలి నుండి బయటపడి అశేష త్యాగాలు చేసి స్వాతంత్ర్యం సాధించుకున్న ఏడున్నర కోట్ల బెంగాలీలు ఇప్పుడు ఇండియా పెత్తనానికి గాని మరొ దేశం పెత్తనానికి గానీ లొంగి పోరని నేషనల్ అవామీ పార్టీ నాయకుడు మౌలానా భషానీ నేడు ఇక్కడ ప్రకటించారు.

"అమెరికా, రష్యానుగాని చైనాగానీ ఎవరు ఎటువంటి దేశాలుఇచ్చినా ఏనిరంకుశాన్ని మాపై రుద్దడానికి యత్నించినా అంగీకరించేది లేదు.

మా భవిష్యత్తు మేమే మా ఇష్ట ప్రకారం ఏర్పరచుకుంటాం. ఇతరులజోక్యాన్ని ఏ మాత్రం సహించబోము" అని శ్రీ భషానీ స్వాతంత్ర్యం లభించిన తరువాత మొదటిసారిగా బహిరంగసభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

పాలనాయంత్రాంగంలోని ద్రోహులను ఊడ్చివేయాలనీ, అశేష త్యాగాలుచేసి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని ఎవరో కొద్దిమందిచేతులో విలాస వస్తువుగా మారకుండా చూడాలని ప్రధాని షేక్ ముజీబుర్ రహమాన్‌కు శ్రీ భషానీ విజ్ఞప్తి చేసారు. పాలనా యంత్రాంగాన్ని మౌలికంగా సంస్కరించనిదే స్వాతంత్ర్యఫలాన్ని ప్రజలు అనుభవించజాలరని ఆయన అన్నారు.

అంతకుముందు ఎట్టి ఆస్తిలేకపోయినా హఠాత్తుగా మిలియనీర్లు, పెద్దపెద్ద భవనాలకు యజమానులుగా తయారయిన వారిని విమర్శిస్తూ ముజీబు రహ్మాన్ ఖ్యాతినీ, పేరునూ ఈ స్వార్థపరులు దుర్వినియోగం

(మిగతా 2వ పేజీలో)

దఫ్తరీ మరి ముగ్గురికి రాజ్యసభ సభ్యులుగా రాష్ట్రపతి నామినేషన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (యు ఎన్.ఐ)

రాష్ట్రపతి శ్రీ వి వి గిరి రాజ్యసభకు నామినేట్ చేసిన నలుగురిలో భారత ప్రభుత్వ మాజీ అటార్నీ జనరల్ శ్రీ సి కె దఫ్తరి ఒకరు.

ఇతర ముగ్గురు: ప్రముఖ కార్టూనిస్టు శ్రీ అబూ అబ్రహం ప్రముఖ నాటక రచయిత శ్రీ హబీబ్ తన్వీర్ ప్రముఖ బెంగాలీ రచయిత ప్రమథనాథ బిసి.

శ్రీయుతులు ఎం. ఎన్ కౌల్ డాక్టర్ హరివంశరాయ్ బచ్చన్, శ్రీ ఎం సి సెతల్వాడ్ రిటైర్ కాగా వారి స్థానాలలో పైనలుగురిని నామినేట్ చేసారు.

పసిపోటీ ప్రేక్షకులపై పోలీసుల లాఠీచార్జి
81మందికి గాయాలు

షిల్లాంగ్, ఏప్రిల్ 2 (యు ఎన్. ఐ)

కుస్తీ పోటీలు చూడడానికై నెహ్రూ స్టేడియమ్‌లోకి తోసుకొనివస్తున్న జనాన్ని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీ చార్జి, బాష్పవాయు ప్రయోగం జరుపగా 81మంది స్వల్పంగా గాయపడ్డారు.

గాయపడినవారి నందరినీ వైద్య చికిత్సకై ఆస్పత్రిలో చేర్చారు.

జనసమూహం రాళ్ళు రువ్వినందున పోలీసులు లాఠీచార్జి చేసారని ఒకపోలీసు అధికారి చెప్పారు.

టికెట్టు ఉన్నవారినికూడా లోపలికి రానివ్వకుండా పోలీసులు అటకాయించినందువల్ల ఈ పరిస్థితి ఏర్పడినదని ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూచిన ఒక వ్యక్తి చెప్పారు.

రు. 20 లక్షల
ఉగాది బంపర్ డ్రా బహుమతులు
మైసూరు స్టేట్ లాటరీ
మొత్తం బహుమతులు 13388
రు. 5,00,000 బంపర్ బహుమతి ఒక్కటే (5 సిరీస్‌లకు కలిసి)

డ్రా తేదీ 16-4-1972
వెల రు 1/- మాత్రమే

5	మొదటి బహుమతులు	ఒక్కొక్కటి రు.	1,00,000
5	రెండవ బహుమతులు	ఒక్కొక్కటి రు.	50,000
5	మూడవ బహుమతులు	ఒక్కొక్కటి రు.	10,000
5	నాల్గవ బహుమతులు	ఒక్కొక్కటి రు.	5,000
25	ఐదవ బహుమతులు	ఒక్కొక్కటి రు.	1,000
250	ఆరవ బహుమతులు	ఒక్కొక్కటి రు.	500
2500	ఏడవ బహుమతులు	ఒక్కొక్కటి రు.	100
5000	ఎనిమిదవ బహుమతులు	ఒక్కొక్కటి రు.	50

పూవి కన్సొలేషన్ బహుమతులుకూడా ఉన్నాయ్!
కండ్లు చెదిరే నగదు బహుమతులే కాకుండా, అపూర్వమైన కన్సొలేషన్ బహుమతులు, బంపర్ బహుమతికీ, ప్రతి సిరీసులోని మొదటి ఏడు బహుమతుల ముందు, వెనుకలనుండు అంకెలకు వున్నాయ్!



సోల్ సెల్లింగ్ ఏజెంట్లు
మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.,
(లాటరీ విభాగం) 'హరినివాస్', 36, కన్నింగ్‌హామ్ రోడ్, బెంగుళూరు-1. టెలిఫోన్: 26713
బ్రాంచీలు: బొంబాయి ● న్యూ ఢిల్లీ ● మద్రాసు

msa/msi 205 TEL

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో శక్తివంతమైన తుపాకుల ఉత్పత్తి త్వరలో ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (యు.ఎన్.ఐ)

ప్రస్తుతపు 25 పౌండర్ ఫీల్డ్‌గన్ కన్నా ఎక్కువదూరం వయోగించడానికి వీలుగాకల 105 మిలిమీటరు తుపాకుల ఉత్పత్తికి జబల్‌పూర్ ఆయుధోత్పత్తి కర్మాగారంలో ఒక సంవత్సరంలోగా ప్రారంభ చర్యలు చేపట్టుతారు.

శక్తివంతమైన ఈ తుపాకుల తయారీకి జబల్‌పూర్‌లోని తుపాకుల తయారీ కర్మాగారంలోను జబల్‌పూర్ సమీపంలో కల ఖమారియా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలోను తగు ఏర్పాట్లను చేస్తున్నారు.

దేశంలో తయారయ్యే సామగ్రితో నూటికి నూరుపాళ్ళ స్వదేశీ ఉత్పత్తిగా ఈ కొత్తరకం తుపాకులను జబల్‌పూర్ గన్ క్యారేజి ఫ్యాక్టరీలో నాలుగైదేండ్లలో ఉత్పత్తిచేయ ప్రారంభించుతారు. ఖమారియా ఫ్యాక్టరీలో ఈ తుపాకి షెల్‌లను తయారు చేస్తారు. క్రితం డిసెంబరులో భారత-పాకిస్తాన్ యుద్ధంలో ఉపయోగించిన తుపాకుల కన్నా వీనితో శత్రుభాగాలలోని స్థావరాలపై తీవ్రంగా దాడులను చేయవచ్చును.

జబల్‌పూర్ తుపాకి గొట్టాల ఫ్యాక్టరీ 15 కోట్ల రూపాయల విస్తరణ పథకం అమలు పూర్తిఅయితే భారత సైనికదళం స్వయం ఆధార కృషిలో మరో అడుగు ముందుకు వేయగలదు.

జబల్‌పూర్‌లో కల మూడు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ఈమధ్య పత్రికా ప్రతినిధుల బృందం ఒకటి దర్శించినది. జబల్‌పూర్‌లో సైనికశకటాల కర్మాగారంకూడా కలదు. పాకిస్తాన్‌తో జరిగిన ఇటీవలి యుద్ధంలో ఈఫ్యాక్టరీలన్నీ భారత సైనిక దళాలకు అవసర సామగ్రిని ఉత్పత్తి చేసి అందివ్వడం ద్వారా ప్రధాన భూమికను నిర్వహించాయి. ఈయుద్ధంలో మన సైనికులు వాడిన ఆయుధసామగ్రిలో అత్యధిక భాగం మన దేశంలోని 33 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలే అందిచ్చాయి.

డిసెంబర్ యుద్ధకాలంలో జబల్‌పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి ఒకటిన్నర నుండి రెండు రెట్లు పెంచారు. ఈ ఫ్యాక్టరీల పనివారలంతా ఓవర్‌టయిము పనిచేశారు. తగినంత ఆయుధసామగ్రి ఉంటేనే కాని సైనికులు ఎక్కువ విశ్వాసంతో పోరాడి విజయాన్ని సాధించగలరు.

ఎల్-70 విమాన విధ్వంసక, రాడార్ గైడెడ్ తుపాకులు పాకిస్తానీ విమానాలను పడగొట్టడంలో అద్భుతంగా పనిచేశాయి. ఈ విమాన విధ్వంసక తుపాకులను జబల్‌పూర్ ఫ్యాక్టరీలోనే ఉత్పత్తి చేశారు. ఈ తుపాకులు ఉపయోగించే షెల్స్‌ను ఖమారియా ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేశారు.

పర్వత ప్రాంతాలలో చేసే యుద్ధంలో వాడే తుపాకులు, వైజయంత టాంకులలో వాడే తుపాకులకు అవసరమైన షెల్స్‌ను కూడా ఈ ఫ్యాక్టరీయే ఉత్పత్తి చేసుంది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో బ్రిటిష్‌వారు 1941లో ఖమారియా ఫ్యాక్టరీని ఏర్పాటుచేశారు. దీనిలో అప్పుడు కేవలం మందుగుండు సామగ్రిని తయారుచేసేవారు. ఇప్పుడు మందు గుండు సామగ్రి కాక రాకెట్లు, బాంబులు, టాంకులను విధ్వంసం చేసే మందు పాతరలు, జలాంతర్గాములను ధ్వంసం చేయడానికి సముద్ర గర్భంలోకి ప్రయోగించే షెల్స్ వెయ్యిపౌండ్ల బాంబులు, విమానాల నుండి భూమిమీదికి ప్రయోగించే రాకెట్లు మొదలయినవి దీనిలో ఉత్పత్తి చేస్తారు.

ఇటీవలి యుద్ధంలో విమానదళం వాడిన 30 మిలిమీటర్ల మందుగుండు సామగ్రి దీనిలో ఉత్పత్తి చేసినదే. వైజయంత టాంకులు ఉపయోగించిన 105 మిలిమీటర షెల్స్. 106 మిలిమీటర్ల రీకాయిల్ లెస్ తుపాకుల షెల్స్ విమానాలు వాడిన 4.5 అంగుళాల షెల్స్ మొదలయినవన్నీ ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేసినవే. నాణ్యమైన మందుగుండు సామగ్రి ఉత్పత్తికి ఈ ఫ్యాక్టరీ ఇంజనీర్లు చాలా కృషి చేశారు.

ఈఫ్యాక్టరీ సమీపంలోకల 82 వందల హెక్టార్ల అటవీ ప్రాంతంలో దీనిలో తయారయ్యే మందుగుండు సామగ్రి పాటవాన్ని ఆయుధాల పాటవాన్ని పరీక్షించుతారు.

తుపాకి గొట్టాల ఫ్యాక్టరీలో ఒక స్విస్ సంస్థ సాంకేతిక సహకారంతో ఎల్-70 విమాన విధ్వంసక తుపాకులను తయారు చేస్తున్నారు. చైనాతో యుద్ధం తర్వాత ఈఫ్యాక్టరీలో పర్వత ప్రాంతాలలో యుద్ధానికై ఉపయోగించే తుపాకులను తయారు చేస్తున్నారు. ఈతుపాకులను కంచర గాడిదలమీద కాని లేక శక్తిమాన్ ట్రక్కులలో కాని తీసుకొని వెళ్ళవచ్చును.

భారీ ఫిరంగులు తేలికరకం ఫిరంగులు 106 మిలిమీటర్ల రీకాయిల్‌లెస్ టాంకు విధ్వంసక తుపాకులు (వీనిని జీపులలో ఉపయోగించవచ్చును) అవడిలో ఉత్పత్తి అయ్యే వైజయంత టాంకులలో అమర్చే తుపాకులు ఈఫ్యాక్టరీలోనే తయారవుతాయి. మేలిరకం ఆయుధాల ఉత్పత్తికి ఈ ఫ్యాక్టరీలో పరిశోధనా అభివృద్ధి విభాగం ఉన్నది.

105 మిలిమీటర్ల తుపాకిని 1965 లోనే డిజైను చేశారు. అనవసరమైన సాంకేతిక పరీక్షలను పూర్తి చేశారు. ఈ ఫ్యాక్టరీలలోనే స్వయం చాలక తుపాకిని తయారు చేసే ప్రతిపాదన పరిశీలనలో కలదు.

జబల్‌పూర్‌లో 1965లో ఏర్పరచిన సైనిక శకటాల ఫ్యాక్టరీ మూడు రకాల శకటాలను ఉత్పత్తి చేస్తున్నది. జర్మన్ సాంకే

తిక సహకారంతో శక్తిమాన్ ట్రక్కులను జపాన్ సహకారంతో నిస్సాన్ గస్తీ కారులను, జోంగా జీప్‌లను సిద్ధం చేస్తున్నారు.

ఈ ఫ్యాక్టరీ విస్తరణ పథకాన్ని అనుసరించి శక్తిమాన్ ట్రక్కుల ఉత్పత్తిని 60 శాతం హెచ్చించుతారు. నిస్సాన్, జోంగా జీప్‌లను ఒకటిన్నరనుండి రెండు రెట్లు పెంచుతారు. నాలుగైదు సంవత్సరాల కాలంలో మన సైన్యానికి కావలసిన అన్ని రకాల శకటాల అవసరాలను ఈ ఫ్యాక్టరీ పూర్తి చేయగలదు.

శక్తిమాన్ ట్రక్కులను అన్ని రకాల రోడ్లపై డీసెల్, కిరోసిన్, పెట్రోల్‌లతో ఇంజనులో స్వల్ప మార్పుతో నడుపవచ్చును.

ఈ ఫ్యాక్టరీ సమీపంలోనే గేబరన్ ఫౌండ్రీని ఏర్పాటుచేస్తున్నారు. ఈఫౌండ్రీలో సాలీనా పదివేల టన్నుల పోత ఇనుమును తయారు చేసాడు. 12 కోట్ల పెట్టుబడితో చెకోస్లవేకియా సహకారంతో ఏర్పరచే ఈ ఫౌండ్రీ 1974-75 నుండి ఉత్పత్తిని ప్రారంభించుతుంది.

సుభాష్‌నగర్‌లో హరిజన భానోదయ సంఘం

సికిందరాబాద్, ఏప్రిల్ 2

కంటికల్‌గేట్- (సుభాష్ నగర్)లో హరిజన భానోదయ సంఘం సర్వసభ్య సమావేశానికి ఇటీవలవార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎమ్ సాగప్ప అధ్యక్షత వహించారు. ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

చైర్మన్: శ్రీ ఎన్ వై. ముత్యాలు శ్రీ ఎస్ బాలకిష్టి, సహాయదారులు: శ్రీయుతులు ఆర్ రాజయ్య ఆర్ నందయ్య వి నరసింహ, ఎమ్ లింగయ్య, ఓ అంగయ్య, ఎమ్. రాములు, పర్యవేక్షకుడు: శ్రీ వి ఎస్ అంగయ్య ఉపాధ్యక్షుడు: శ్రీ వై బాబయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. బాల్‌రాజు, సహాయ కార్యదర్శి: శ్రీ జె సుక్కయ్య సాంఘిక కార్యదర్శి: శ్రీ ఆర్. బలరాం ప్రచార కార్యదర్శులు: శ్రీ వి నర్సయ్య, శ్రీ టి. దానయ్య, కార్యనిర్వాహకులు: శ్రీయుతులు ఎమ్.జంగయ్య, కె.చిన్నదయ్య వి యాదయ్య, కోశాధికారి: శ్రీ బి భూమయ్య మరి 12 మంది సభ్యులు.

కాంగ్రెస్ నాయకుడు అనంతరామరెడ్డి మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 2

నగర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, మాజీ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎస్ అనంతరామరెడ్డి నేడు మధ్యాహ్నం 3-40 గంటలకు గుండెపోటువల్ల మరణించారు.

అంత్యక్రియలు రేపు అంబర్‌పేటలో జరుగుతాయి.

కేరళలో ప్రయివేటు బస్సు యజమానుల ఆందోళన విరమణ

త్రిచూర్, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

కేరళలోని ప్రయివేటు బస్సులు లారీల యజమానులు తమ ప్రత్యక్ష చర్య కార్యక్రమాన్ని నేడు ఉపసంహరించుకున్నారు.

ఆందోళనను ఉపసంహరించుకొనడానికి వీరు తీసుకున్న నిర్ణయాన్ని కేరళ రవాణా మంత్రి ఎం. ఎన్ గోవిందన్‌నాయర్ ఆహ్వానించారు.

ప్రయాణికులు సరకుల రవాణాపన్నుపై కేరళ ప్రభుత్వం సర్‌చార్జిని విధించడంవల్ల ప్రయివేటు బస్సులు లారీల యజమానులు ఈ ఆందోళనను ప్రారంభించారు.

రవాణా మంత్రి గోవిందన్ నాయర్ ఈ సర్‌చార్జి ఈ నెల ఆఖరువరకు విధించబోమని హామీ ఇచ్చినందున ఆందోళనను విరమించారు.

నగరంలో నేడు

ట్యాంకుబండ్‌లోని తెలంగాణా ప్రజా సమితి కేంద్ర కార్యాలయంలో సాయంత్రం 4-30 గంటలకు విద్యార్థులు యువకుల సమావేశం జరుగుతుంది.

నిస్సైనిక మండలం క్వాంగ్‌త్రి నగరం దక్షిణ శ్రేణి ధ్వంసం

సైగాన్, ఏప్రిల్ 2 (రాయిటర్)

క్వాంగ్‌త్రి నగరం రక్షణ శ్రేణులపై దాడి చేస్తున్న ఉత్తర వియత్నామ్ దళాలకు కోల్‌స్థావరం పట్టుబడింది. ఈ స్థావరాన్ని స్వాధీనం చేసుకున్న తరువాత ఉత్తర వియత్నామ్ సాయుధ దళాలు ఇప్పుడు మాయిలాన్ శిబిరంపై అగ్ని గోళాల వర్షం కురిపిస్తాయని తెల్లవారేలోగా ఈ స్థావరం కూడా కూలి పోవచ్చని అక్కడి వర్గాలవారు చెప్పారు.

"ఉత్తర వియత్నాం దళాలు క్వాంగ్‌త్రి పట్టణంపై తమపట్టును ప్రతిష్ఠించదలచుకున్నట్టున్నది" అని ఒక అమెరికన్ సైనిక అధికారి అన్నారు.

మాయలాన్ శిబిరం కూడా కూలిపోతే క్వాంగ్‌త్రి పట్టణం చుట్టూ దక్షిణ శ్రేణిలో భాగంగా నిర్మించిన పదమూడు స్థావరాలలో ఒకేఒక డాంగ్‌హా శిబిరం మాత్రమే మిగిలిపోతుంది.

నిస్సైనిక ప్రాంతానికి 10 కిలోమీటర్ల దక్షిణానగల డాంగ్‌హా పట్టణానికి మూడు వందల గజాలదూరంలో నేడు పట్టపగలు దక్షిణ వియత్నామ్ టాంకు దళాలకు ఉత్తర వియత్నామ్ టాంకు దళాలకు హోరాహోరి యుద్ధం జరిగింది.

కారోల్ శిబిరంలో సలహాదారుగా ఉన్న ముగ్గురు అమెరికన్లను శిబిరం కూలిపోతూ ఉండగా హెలికాప్టర్‌లో అక్కడ నుండి తరలించారు.

వేలాదిమంది దక్షిణ వియత్నామ్ సైనికులు లొంగిపోతూ ఉండగా తాను చూచినట్లు ఈ హెలికాప్టర్ పైలట్ యు.పి.ఐ విలేకరికి చెప్పారు.

తాండూరులో పశుగణాల లెక్కల సేకరణ శిక్షణ తరగతులు

తాండూరు, ఏప్రిల్ 2

పశుగణాల లెక్కల సేకరణ శిక్షణ తరగతులు తాండూరు పంచాయతీ సమితి కార్యాలయంలో గత నెల 28 న జరిగినవి. 131 గ్రామాలకు చెందిన గ్రామాధికారులు సమితిలోని గ్రామసేవకులు ఈ శిక్షణ తరగతులకు హాజరయ్యారు. శిక్షణ తరగతులను తాండూరు తహసీల్దారు శ్రీ వి. రామకృష్ణారెడ్డి నిర్వహించారు. పశుగణాల లెక్కల సేకరణకు సంబంధించిన ఫారాలను ఎలా పూర్తి చేయవలసిందీ ఆయన వివరించారు.

బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి ఎస్.ఎం. హెచ్ హుస్సేనీకూడా ఇందులో పాల్గొన్నారు.

రాష్ట్రాలకు అడ్వాన్సులు

(1వ పేజీ తరువాయి)

వానిలో కొత్త పన్నుల ప్రతిపాదనలేవీ లేవు.

ఎన్నికలు జరుగని కేరళ తమిళనాడు ఒరిస్సా యు.పి. రెగ్యులర్ బడ్జెట్లనే ప్రతిపాదించాయి. వానిలో కొన్ని కొత్త పన్నులున్నవి. పంజాబ్ పశ్చిమబెంగాల్ బడ్జెట్‌లలో అదనపు పన్నులేవీలేవు. హర్యానా గత ఫిబ్రవరిలో ప్రతిపాదించిన బడ్జెట్‌ను ఇంకా ఆమోదించలేదు.

1972-73లో 15 రాష్ట్రాలు 230 కోట్ల సామూహిక లోటును చూపించాయి. మహారాష్ట్ర గుజరాత్‌లు మొత్తం 88 కోట్ల మిగులును చూపాయి. బీహార్, యు.పి.ల బడ్జెట్‌లో పెద్ద మొత్తం లోటు కలదు.

ఢిల్లీలో కల్తీసారా తాగి చనిపోయిన వారిసంఖ్య 30కి పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (యు.ఎన్.ఐ)

ఢిల్లీలో కల్తీసారా తాగినందువల్ల మృతిచెందిన వారిసంఖ్య 30కి పెరిగింది.

ఇంకా 10 మంది పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలిసింది.

గత గురువారంనాడు కల్తీసారా తాగినందువల్ల మొత్తం 60మందిని ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో నలుగురిని విడుదల చేసారు.

ఇంతకుముందు గత జనవరిలో జరిగిన సంఘటనలో కల్తీసారా తాగినందువల్ల 100 మందికిపైగా మృతిచెందారు.

మధ్యప్రదేశ్‌లో దొంగల ముఠాల లొంగుబాటు పథకంపై పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

మధ్యప్రదేశ్‌లోని చంబల్‌లోయ ప్రాంతంలో దోపిడీ చర్యలను కొనసాగించే దొంగల ముఠాలు స్వచ్ఛందంగా లొంగిపోవడానికై సర్వోదయ నాయకుడు జయప్రకాశ్‌నారాయణ పథకాన్ని కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ సహాయ కార్యదర్శి కె.సి. పంత్ అధ్యక్షతన ఉన్నత స్థాయిలో చర్చించారు.

ఈ సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో కె.సి. పంత్ మాట్లాడుతూ ఈ సమస్యకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించామని అంశాలను ఇంకా పరిశీలించవలసి ఉన్నదని ఈ సమావేశం వివిధ అంశాలను స్పష్టీకరించుకొనడానికి దోహదమిచ్చినదని తెలిపారు.

ఉన్నతస్థాయిలో జరిగిన సమావేశానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పి.సి. సేథి రాజస్థాన్ ముఖ్యమంత్రి బర్కతుల్లాఖాన్, యు.పి. హోం వ్యవహారాల ఉపమంత్రి ఆర్. కె. ద్వివేది హాజరయినారు. సర్వోదయ కార్యకర్తలు దోపిడి దొంగలలో పరివర్తనను తీసుకొని రావడానికి చేస్తున్న కృషిని జయప్రకాశ్ నారాయణ వివరించారు.

1960 లో ఆచార్య వినోబాభావే బందిపోటు దొంగలను సంస్కరించడానికై చేసిన కృషి ఫలితాలను ఈ సమావేశంలో సమీక్షించారు. అప్పుడు 19 మంది దోపిడీ దొంగలు లొంగి పోయారు. అయినా ఆ సమస్య ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నది.

సమావేశంనుండి జయప్రకాశ్‌నారాయణ వెళ్ళిపోయిన తర్వాత మంత్రులు తమలో తాము చర్చించుకున్నారు.

దోపిడీ దొంగల విషయమై ప్రభుత్వం సర్వదా అప్రమత్తంగానే ఉండాలని ఐతే వారి లొంగుబాటును ప్రోత్సహించడానికై కొంత కాలం ప్రభుత్వం దోపిడీ దొంగలకు వ్యతిరేకంగా తీసుకొనే చర్యలను ఆపివేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్టు తెలుస్తున్నది. చంబల్‌లోయ ప్రాంతంలో భూములను సాగులోనికి తేవడం రోడ్లను నిర్మించడం మొదలగు అంశాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చాయి.

పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం చేయాలని సెంటో కూటమి ఆత్రుత

కరాచి, ఏప్రిల్ 2 (ఎ.ఎఫ్.పి)

ఇటీవల భారత దేశంతో యుద్ధంలో దెబ్బతిన్న పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం చేయాలని సెంటో కూటమి (మధ్య ప్రాచ్య రక్షణ ఒడంబడిక), సభ్య దేశాలు ఆత్రుతతో ఉన్నాయని ఆ సమాఖ్య కార్యదర్శి జనరల్ నసీర్ అస్సార్ (ఇరాన్) నేడిక్కడ ప్రకటించారు.

పాకిస్తాన్‌కు సెంటో నుండి ఆయుధ సహాయం గురించి ప్రత్యేకంగా సభ్యదేశాలకు ఆయుధాలు సమకూర్చవలసిన బాధ్యత సెంటోపై లేదని ఆయన అన్నారు.

"ఆ వ్యవహారం కూటమిలోని సభ్య దేశాలు పరస్పరం చూసుకోవలసినదే" అని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో సుస్థిరత ఏర్పడేట్టు చేయడమే ఆర్థిక సహాయం ఉద్దేశమని ఆయన అన్నారు.

పాక్ అధ్యక్షుడు భుట్టో, తదితర మంత్రులతో చర్చలకై ఆయన ఇస్లామాబాద్‌కు వెళ్తారు.

ప్రైవేటు సంస్థలలో స్థానికులకు ఎక్కువ ఉద్యోగాలకై ఆదేశాలు

కార్మికమంత్రి టి అంజయ్య హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 2

ప్రైవేటు సంస్థలలో స్థానిక అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు ఎక్కువగా కల్పించేలా ఆయాకంపెనీలను ఆదేశించగలమని కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య ఇటీవల హామీ ఇచ్చారు. ఉప్పల్ పారిశ్రామిక వాడలోని వివిధ సంస్థలవారు స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని చిన్న చిన్న ఉద్యోగాలు కూడా ఇతర ప్రాంతాల అభ్యర్థులకే ఇస్తున్నారని శాసనసభ్యులు శ్రీ నాగం కృష్ణ శ్రీమతి సుమిత్రాదేవి ఉప్పల్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ శ్రీ నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ గోవర్ధన్ మున్నగువారు ఫిర్యాదు చేసిన సందర్భంలో మంత్రి పై విధంగా హామీ ఇచ్చారు.

నేడు ఢిల్లీకి రష్యా ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

వ్యవసాయశాఖ ఉపమంత్రి డాక్టర్ ఆర్ ఎస్ సిదిక్ నాయకత్వాన నలుగురు సభ్యులుగల సోవియట్ ప్రతినిధివర్గం రేపు ఢిల్లీకి వస్తున్నది.

వ్యవసాయ పరిశోధన అభివృద్ధి విషయంలో పరస్పర సాంకేతిక సహకారం గురించి వీరు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ సహాయమంత్రులు షేర్‌సింగ్ ఎ.పి. షిండేలతో చర్చలు జరుపుతారు.

ఈ ప్రతినిధివర్గం మన దేశంలో రెండు వారాలపాటు పర్యటిస్తుంది.

హైదరాబాద్, లూధియానా పంత్‌నగర్‌లలోని వ్యవసాయ పరిశోధన కేంద్రాలను ఈ ప్రతినిధివర్గం సందర్శిస్తుంది.

యుద్ధఖైదీల సమస్యపై త్వరపడి ఒప్పందం కుదుర్చుకోరాదని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (యు.ఎన్.ఐ; పి.టి.ఐ)

యుద్ధఖైదీల సమస్యపై పాకిస్తాన్‌తో త్వరపడి ఒప్పందం కుదుర్చుకోరాదని జనసంఘ్ నాయకుడు శ్రీ వాజపేయి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఇతర సమస్యలనన్నింటినీ విస్మరించి యుద్ధఖైదీల సమస్యపై పాకిస్తాన్‌తో చర్చలు ప్రారంభించేందుకు భారతదేశంపై రష్యా ఒత్తిడి తెస్తున్నట్లు కన్పిస్తున్నదని ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఈ సారి గనుక ఇండియా పాకిస్తాన్‌తో తాష్కెంట్ ఒప్పందంలాంటి శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకుంటే తమ పార్టీ దానికివ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం సాగిస్తుందని ఆయన అన్నారు.

విదేశాంగమంత్రి స్వరణ్‌సింగ్ ఆకస్మికంగా మాస్కోకు వెళ్ళడానికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని ఆయన అన్నాడు.

తాష్కెంట్ తరహా ఒప్పందానికి ఇండియాపై రష్యా ఒత్తిడి తేవడానికయత్నిస్తున్నదని ప్రజలలో నెలకొన్న "భయాన్ని" ఇది పెంచుతున్నదని ఆయన అన్నారు.

భారత-పాకిస్తాన్‌ల మధ్య చర్చలకు మార్గం ఏర్పరచడానికై లేకపోయినా యుద్ధఖైదీల విడుదలకు రష్యా యత్నిస్తున్నదని "వదంతులు" వ్యాపించాయని ఆయన అన్నారు.

నౌఖాలీలో పెద్దఎత్తున ఆయుధాల పట్టివేత

నౌఖాలి, ఏప్రిల్ 2 (ఐ.ఎన్.ఎ)

సేన్‌బాగ్‌థానా ఇలాకాలోని కేశవ్‌పూరా గ్రామంలోని ఒక ఇంటిలో పెద్ద ఆయుధ గిడ్డంగిని పోలీసులు పట్టుకొన్నారు.

7రకాల వరతుపాకులు, రెండు స్టెన్‌గన్‌లు 64రైఫిల్ 50వేలరౌండ్ల తూటాలు పేలుడు పదార్థాలు పట్టుబడినవి.

క్రీడాభూమి

రంజీట్రాఫీ సెమీ ఫైనల్స్: మైసూరుపై బొంబాయి విజయం తథ్యం

బొంబాయి, ఏప్రిల్ 2 (పి.టి.ఐ,యు.ఎన్.ఐ)

రంజీ ట్రాఫీ సెమీఫైనల్స్‌లో మైసూరుపై బొంబాయి విజయం సాధించడం తథ్యమనే చెప్పవచ్చు.

నేడు మూడవరోజున ఆట ఆపుచేసే సమయానికి మైసూరు తన రెండవ ఇన్నింగ్సులో కేవలం 81 పరుగులుచేసి 7వికెట్లు కోల్పోయింది.

విజయంసాధించాలంటే మైసూరురెండవ ఇన్నింగ్సులో 455 పరుగులు చేయవలసి ఉన్నది.

అంతకుముందు బొంబాయి తన రెండవ ఇన్నింగ్సులో ఎనిమిది వికెట్లకు 316 పరుగులుచేసి డిక్లేర్‌చేసింది. పార్కర్ 95 పరుగులు చేసాడు.

మైసూరు రెండవ ఇన్నింగ్సులో బొంబాయి స్పిన్‌బౌలర్లు శివాల్కర్‌రిగే, ప్రతిభావంతంగా బౌల్‌చేసారు. శివాల్కర్ 3వికెట్లు రిగే 2 వికెట్లు సాధించారు.

స్కోరు వివరాలు:

బొంబాయి మొదటి ఇన్నింగ్సు: 157

మైసూరు మొదటి ఇన్నింగ్సు: 90

బొంబాయి రెండవ ఇన్నింగ్సు:

గవాస్కర్ ఎల్.బి.డబ్ల్యు. చంద్రశేఖర్ 46 పాద్కర్ ఎల్.బి.డబ్ల్యు. విజయకృష్ణ 95, వడేకర్ సి విశ్వనాథ్ బి ప్రసన్న 15 సర్దేశాయి సి. విజయకృష్ణ బి చంద్రశేఖరం, మన్‌కడ్ సి, చంద్రశేఖర్ బి ప్రసన్న 28, సోల్కర్‌రనవుట్ 76, రిగే సి రఘునాథ్ బి విజయకృష్ణ 25 నాయిక్ స్టంపెడ్ కిర్మాని విజయకృష్ణ 24 హరిరే నాటౌట్. ఎక్స్‌ట్రాలు 7 మొత్తం ఏడు వికెట్లకు 316 పరుగులు చేసి డిక్లేర్.

వికెట్ల పతనం 1-107, 2-126 3-126 4-174, 5-208, 6-266 7-312, 8-316.

బౌలింగ్: సురేష్ 5-0-27-0, విజయకుమార్ 8-0-26-0, విజయకృష్ణ 28-0-107-3, ప్రసన్న 38-6-64-2, చంద్రశేఖర్ 21-1-85-2.

మైసూరు రెండవ ఇన్నింగ్సు:

విజయకుమార్ ఎల్.బి.డబ్ల్యు. శివాల్కర్ 31 రఘునాథ్ సి. వడేకర్ బి. నాయక్ 0, కిర్మాని ఎ.బి.డబ్ల్యు. శివాల్కర్ 20, విశ్వనాథ్‌సి పార్కర్ బి రిగే 4, పటేల్ ఎల్.బి.డబ్ల్యు. శివాల్కర్ 0, అశోక్ ఆనంద్ నాటౌట్ 10, సురేష్ బి సోల్కర్ 7, విజయకృష్ణ సి మన్‌కడ్ బి రిగే 4, ప్రసన్ననాటౌట్ 0 ఎక్స్‌ట్రాలు 5 మొత్తం 7 వికెట్లకు 81.

వికెట్ల పతనం: 1-4, 2-45, 3-52, 4-56, 5-62, 6-77 8-31

బౌలింగ్: ఇస్మాయిల్ 4-0-19-0. నాయిక్. 4-1-18-1 సోల్కర్ 4-1-7-1 శివాల్కర్ 14-7-22-3, రిగే 11-6-10-2

ఇజ్రాయిల్‌పై థాయిలెండ్ గెలుపు

రంగూన్, ఏప్రిల్ 2 (ఎ.ఎఫ్.పి)

ఆసియన్ ప్రీ-ఒలింపిక్ ఫుట్‌బాల్ పోటీల మొదటి సెమీఫైనల్స్‌లో థాయ్‌లెండ్ నిన్న ఇజ్రాయిల్‌ను 4-2 గోల్‌లతో ఓడించింది.

ఆట పూర్తయ్యే సమయానికి ఉభయజట్లు సమఉజ్జీలుగా ఉన్నాయి. ఏ జట్టు గోలు చేయలేదు సమయం పొడిగించినా ప్రయోజనం లేకపోయింది చివరకు పెనాల్టీకిక్‌ల ద్వారా విజేతలను నిర్ణయించారు.

డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలో శ్రీలంకపై ఇండియా విజయం

లక్నో, ఏప్రిల్ 2 (యు.ఎన్.ఐ, పి.టి.ఐ)

భారతదేశం డేవిస్‌కప్ టెన్నిస్ పోటీల (తూర్పుమండలం రెండవరౌండ్‌లో ప్రవేశించేందుకు అర్హత సంపాదించింది.

నేడిక్కడ శ్రీలంకతో జరిగిన డబుల్స్ పోటీలో ఇండియా 6-3, 6-2, 6-3 స్కోరుతో విజయం సాధించింది.

డబుల్స్‌లో ఇండియా తరఫున జైదీప్ ముఖర్జీ, ప్రేమ్‌జీత్‌లాల్, శ్రీలంక తరఫున వింటే కుమార్ ఆడారు.

నిన్న సింగిల్స్‌లో ముఖర్జీ కుమారేసను 6-3, 6-4 6-3 స్కోరుతోను, ప్రేమ్‌జీత్‌లాల్ పతిగదేరను 6-1, 6-1, 6-1 స్కోరుతోను ఓడించారు.

రివర్స్‌సింగిల్స్ పోటీలు రేపు జరుగుతాయి.

పంజాబ్‌పై హైదరాబాద్ ఆధిక్యత

జలంధర్ ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

రంజీ ట్రాఫీ క్వార్టర్‌ఫైనల్స్ పోటీలో హైదరాబాద్ పంజాబ్‌ను మొదటి ఇన్నింగ్సులో 161 పరుగులకు ఆలౌట్ చేసింది.

హైదరాబాద్‌కన్న మొదటిఇన్నింగ్సులో 315 పరుగులు వెనుకబడిన పంజాబ్‌జట్టు రెండవ ఇన్నింగ్సులో నేడు ఆట ఆపుచేసే సరికి నాలుగు వికెట్ల నష్టానికి 103 పరుగులు చేసింది.

హైదరాబాద్ మొదటి ఇన్నింగ్సులో 476 పరుగులు చేసింది. రేపు ఆట చివరి రోజు.

నగరంలో అరవిందుని జన్మదినోత్సవాలు

హైదరాబాద్ ఏప్రిల్ 2

అరవిందుని జన్మదినోత్సవాల సందర్భంగా అరవిందుని బోధనల దృష్ట్యా విద్య సాంఘిక రంగాలలో భారతదేశ పునర్నిర్మాణం" అనే విషయంపై ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో మానవతత్వశాస్త్ర సంస్థ ఆధ్వర్యంలో ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటలదాకా చర్చాగోష్ఠి జరుగుతుంది.

సాయంత్రం 6 గంటలకు కోఠి మహిళా కళాశాల దర్బార్ హాలలో భారతదేశ భవిష్యత్ విధ్వంసమానకాలాలకు అరవిందుని ఆలోచనా సరళి సామయికత అనే విషయంపై బహిరంగ సభ ఉస్మానియా వైస్ చాన్స్‌లర్ శ్రీ నరోత్తమరెడ్డి అధ్యక్షత వహిస్తారు ముఖ్య మంత్రి శ్రీ పి వి.నరసింహారావు ప్రధాన అతిథిగా పాల్గొంటారు. ఆశ్రమం నుండి వచ్చిన నవజాత ఉదారరేటీట్ జోషి ఉపన్యసిస్తారు. మొదట అరోవిల్‌పై ప్రదర్శన ఆశ్రమ కార్యకమాలపై చలన చిత్ర ప్రదర్శనం జరుగులాయి.

భాషాని ప్రకటన

1వ పేజీ తరువాయి

చేస్తున్నారని శ్రీ భాషాని అన్నారు. ఈ స్వార్థపరుల చర్యలను అదుపులో పెట్టకపోతే ముజీబ్ ఖ్యాతి కూడా చివరకు దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు.

కనబడిన వెంటనే నక్సలైట్లను కాల్చివేయాలని, ముజీబుర్‌రెహ్మాన్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, నక్సలైట్లు ఎలా కనబడతారని, కనబడగానే వారే నక్సలైట్లుగా ఎలా గుర్తిస్తారని ఎదురుప్రశ్న వేసారు.

నక్సలైట్లని అనుమానం ఉంటే వారిని వెంటనే నిర్బంధించి విచారిస్తామనీ ఏదైనా నేరం చేసినట్లు అనుమానముంటే అక్కడే వెంటనే కాల్చివేసే ప్రమాదం ఉన్నదని విచారణలేకుండాకాల్చివేయడమనేది బ్రిటిష్ వాళ్ళ కాలంనాటి పద్ధతి అని ఇది ఎంతయినా గర్హనీయమని ఆయన అన్నారు.

కార్మికులకు సమ్మె హక్కు ప్రసాదించాలని వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు గైకొనాలని, శ్రీ భాషాని విజ్ఞప్తి చేసారు.

నగరంలో సినిమాలు

చిత్రాణి, అనంత్, సుదర్శన్	పిడుగుపాటు
అంజలి	శతేకర్ జానకి
అలంకార్	రంగస్నకవటం
ప్రభాత్	అమ్మమాట
నవరంగ్, అజంతా, మినర్వా	బాంబే టు గోవా
దిలాద్, శ్యామ్, అప్సర	ఓల్ రొమాంటి
అశోక్, సుధ, మనోహర్, లిబర్టీ	ఏక్ హసీనా దో దివానే
కాంతి	రైతుకుటుంబం
సాగర్	ఒకే కుటుంబం
రాజేశ్వర్, సంగం	బందిపోటు భయంకర్
కమల్	జానిమేరానామ్
లత	దోరాహా
స్కైలైన్	దోరాహా
ఆషా	దోరాహా
సంగీత్	దోరాహా
రామకృష్ణ 35 ఎం.ఎం.	ఉపహార్
వెంకటేశ్, ప్యారడైజ్	సంపూర్ణ రామాయణం
రామకృష్ణ 70 ఎం.ఎం.	పాకీజా
నటరాజ్	బాబర్‌జా
దిల్‌షాద్	షర్ మరేకి కహానీ
లిబర్టీ హౌస్	ఛగస్
పాషా	ది ఫైర్‌మెన్ ఆర్మీ
అనురాధ	అపురే ప్రేమ
శ్రీ కాంతి	దుష్మన్
అమర్	ప్రేమనగర్
కల్పన	జానిమేరానామ్
దీపక్	పిలుపిడుగు
విజయలక్ష్మి	మహమ్మద్ బిన్ తుగ్లక్
జగత్	బుల్లెమ్మ బుల్లోడు

విశాఖపట్టణంలో సినిమాలు

అలంకార్	శతేకర్ జానకి
చిత్రాలయ	కథానాయకుడు
కృష్ణా	సరస్వతి శపథం
మహాలక్ష్మి	ఆనందనిలయం
నవరంగ్	రైతు కుటుంబం
పరమేశ్వరి	మొనగాళ్ళకుమొనగాడు
పూర్ణ	సంపూర్ణ రామాయణం (పాతది)
ప్రభాత్	బుల్లెమ్మ బుల్లోడు
రాజేశ్వరి	సంపూర్ణరామాయణం
రామకృష్ణ	బందిపోటు భయంకర్
సరస్వతి	పిడుగుపాటు
లక్ష్మి	గంగాతెరాపానీఅమ్మృత్
జగదాంబ	వార్ డెవిల్స్
మనోరమ	నాదాన్
లీలామహల్	ది క్వీన్ ఆఫ్ మిస్సిస్ ట్రోజన్

చర్చలద్వారా ఉపఖండంలో శాంతిస్థాపనకై భుట్టో ప్రత్యేక దూతకు జపాన్ సూచన

టోక్యో, ఏప్రిల్ 1 (యు.ఎన్.ఐ,రాయిటర్)

చర్చల ద్వారా భారత ఉపఖండంలో సత్వరంగా శాంతి స్థాపనకై జపాన్ ఆశిస్తున్నదని జపాన్ విదేశాంగమంత్రి తకెవో ఫుకుడా పాకిస్తాన్ అధ్యక్షుని ప్రత్యేక దూతతో నిన్న చెప్పారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో ప్రత్యేక దూతగా రాజకీయ వ్యవహారాలు, కమ్యూనికేషనల శాఖ మంత్రి గులామ్ ముస్తఫా జాటోయ్ జపాన్ ప్రభుత్వంతో చర్చలు జరుపడానికి శుక్రవారం రాత్రి యిక్కడకు వచ్చారు.

జాటోయ్ నిన్న విదేశాంగశాఖ కార్యాలయంలో విదేశాంగ మంత్రి ఫుకుడాను కలుసుకుని, భారత ఉపఖండంలో పరిస్థితి, జపాన్-పాకిస్తాన్‌ల మధ్య ఆర్థికసహకారం గురించి చర్చలు జరిపారు.

నలభై నిమిషాలపాటు జరిగిన చర్చలలో, పాకిస్తాన్‌కు జపాన్ ఆర్థికసహాయం కోసం జాటోయ్ విజ్ఞప్తి చేశారు.

ఎటిషరతులు లేకుండా భారతదేశంతో, బంగ్లాదేశ్‌తో చర్చలు జరుపడానికి పాకిస్తాన్ సిద్ధమేననీ, అయితే బంగ్లాదేశ్‌ను అద్యతన భవిష్యత్తులో పాకిస్తాన్ గుర్తించలేదని ఆయన తెలియజేశారు.

భోలక్‌పూర్‌లో హనుమజ్జయంతి

సికిందరాబాద్ ఏప్రిల్ 2

భోలక్‌పూర్ సదానంద యువజన సంఘం పక్షాన హనుమజ్జయంతి ఉత్సవాలు ఇటీవల జరిపించారు.

సంఘాధ్యక్షుడు శ్రీ ఎం రాములు ఆధ్వర్యాన యజ్ఞం నిర్వహించారు, ఆతర్వాత హనుమాన్ పతాకను ఊరేగించారు. రాత్రిపూట సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

శ్రీ టి ఎం అంజయ్య, ముఖ్యఅతిథిగా విచ్చేసారు.

ఆ మరునాడు పేదలకు అన్నదానం చేసారు.

బంగ్లాదేశ్‌కు త్వరలో ఆఫ్ఘనిస్తాన్ ప్రతినిధివర్గం రాక

కాబుల్, ఏప్రిల్ 2 (యు.ఎన్.ఐ)

ఢాకాను సందర్శించనున్న ఆఫ్ఘన్ ప్రతినిధివర్గంలో ఆఫ్ఘన్ ప్రభుత్వ విదేశాంగ కార్యాలయ ప్రతినిధిని చేర్చడంలో తమకు ఎట్టి అభ్యంతరం లేదని బంగ్లాదేశ్ ప్రభుత్వం తెలియజేసినది.

బంగ్లాదేశ్‌లోని ఆఫ్ఘన్ పౌరులను స్వదేశానికి తరలించే విషయం ఢాకాలో చర్చలు జరుగుతాయి.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ సహాయంతో కొన్ని వందల మంది ఆఫ్ఘన్ పౌరులు స్వదేశానికి తిరిగి వచ్చారు.

ఆఫ్ఘనిస్తాన్ ఇంతవరకు బంగ్లాదేశ్‌ను అధికారికంగా గుర్తించలేదు.

బంగ్లాదేశ్‌లోని ఆఫ్ఘనిస్తాన్ పౌరుల తరలింపు బంగ్లాదేశ్‌లోనే స్థిరపడిపోదలచే ఆఫ్ఘనిస్తాన్ దేశీయుల ఆస్తుల హక్కులకు సంబంధించిన అంశాలను ఆఫ్ఘన్ ప్రతినిధివర్గం చర్చించుతుంది.

పంచాంగం

సోమవారం, ఏప్రిల్ 3

స్వస్తి శ్రీ చాంద్రమాన పరీధావి నామ సంవత్సర చైత్ర కృష్ణ చవితి. ఉదయం గం. 11-07 ని॥లవరకు తదుపరి పంచమి అనూరాధ రాత్రి (తెల్లవారు జామున) గం. 4-22 ని॥ల వరకు, తర్వాత జ్యేష్ఠ వర్జ్యం సూర్యోదయాత్పూర్వం గం 5-58 ని॥ల నుండి గం 7-46 ని॥ల వరకు.

ఉదయము ఏ కొత్త ప్రయత్నములకు శుభము కాదు

కొత్త వ్యాపారముల ప్రారంభము, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ క్రీడారంగ సంబంధ విషయములకూ గృహవసతియందు మార్పులకూ బంధుమిత్రుల నుండి సహాయాపేక్ష శుభఫలితముల నీయజాలము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు, భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ, బహిరంగ సభలకూ శుభము

వ్యాపార రంగము-వెండి బంగారములు, సాతులు, షేర్లు యథాతథముగా నుండును. నూనెలు, నూనె గింజలు, ధర తగ్గును, ప్రత్తి, జనపనార ధర హెచ్చును.

17 రాష్ట్రాలకు 4 కోట్ల ప్రత్యేక రుణాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (యు.ఎన్.ఐ)

నీటిపారుదల, వరదల నిరోధం, విద్యుచ్ఛక్తి పథకాల దుర్వాపు గురించి 17 రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నాలుగు కోట్ల రూపాయలను ప్రత్యేక రుణాలుగా మంజూరు చేసినది.

వీనిని ప్రణాళికేతరమైనరుణాలుగాలెక్కకట్టుతారు, 15 వార్షిక వాయిదాలలో వీనిని తిరిగి చెల్లించవలసి ఉంటుంది.

మంజూరుచేసిన రుణాలు రాష్ట్రాలవారీగా ఆంధ్రప్రదేశ్ 25 లక్షలు అస్సాం ఐదు లక్షలు, బీహార్ 40 లక్షలు, గుజరాత్ 28 లక్షలు హర్యానా 12 లక్షలు జమ్మూ కాశ్మీర్ ఐదు లక్షలు, కేరళ 12 లక్షలు, మధ్యప్రదేశ్ 40 లక్షలు, మహారాష్ట్ర 27 లక్షలు, మైసూర్ 25 లక్షలు, ఒరిస్సా 20 లక్షలు రాజస్థాన్25 లక్షలుబెంగాల్, 19 లక్షలు, హిమాచల్ ప్రదేశ్ 30 లక్షలు పంజాబ్ 15 లక్షలు.

లాహోర్ సమీపాన మిల్లు నిర్వహణ కార్మిక సంఘం కైవసం

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 యు.ఎన్.ఐ)

లాహోర్ సమీపంలోని మురిడిక్‌లో ప్రభుత్వాధిపత్యంలోని ఒక కర్మాగారం యాజమాన్య బాధ్యతను ఇటీవల కార్మిక సంఘం చేపట్టిందని కరాచీనుండి వెలువడే "డాన్" పత్రిక తెలియజేసింది.

అవినీతిపరులైన అధికారుల జాబితా రీత్యా తప్పనిసరిగా కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ పదవినుండి తొలగిపోయిన ఒక ప్రభుత్వ అధికారి స్థానే కార్మిక సంఘం అధ్యక్షుడు కర్మాగారం మేనేజింగ్ డైరెక్టరుగా పదవీ బాధ్యతలను చేపట్టి, సంఘం కార్యదర్శిని కూడా మరొక డైరెక్టర్‌గా నియమించేటు కార్మిక సంఘం ద్వారానే ఏర్పాట్లు చేశారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ గోపాలరావు ఎక్బోటె చేత గవర్నర్ శ్రీ ఖండూభాయిదేశాయి ఏప్రిల్ ఒకటవ తేదీన ప్రమాణస్వీకారం చేయించినప్పటి దృశ్యం

శాసన సభ్యులకు ఇతర పదవులు:

అడ్వొకేట్ జనరల్ అభిప్రాయం సేకరించాలి స్పీకర్ ఆదేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి) హైదరాబాద్ ఏప్రిల్ 2

శాసనసభ్యులుగాగానీ, పార్లమెంటు సభ్యులుగాగానీ ఎన్నికయిన తరువాత కూడా పంచాయతీసమితి అధ్యక్షుడుగా సర్పంచ్‌గా కొనసాగవచ్చునని స్పష్టం చేసూ పంచాయతీరాజ్‌శాఖ జారీచేసిన మెమొరాండంపై అడ్వొకేట్ జనరల్ అభిప్రాయం తీసుకోవాలని విధానసభ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న ప్రభుత్వాన్ని ఆదేశించారు.

న్యాయశాస్త్రానికి చట్టానికి సంబంధించి నంతవరకు ఇది ఎందుకు సముచితమైనదో ఈ మెమొరాండంలో సందేహానికి ఆస్కారం లేకుండా స్పష్టంగానే చెప్పారని అడ్వొకేట్ జనరల్ అభిప్రాయం తీసుకునే విషయంలో కూడా తనకేటి అభ్యంతరం లేదనీ, అయితే అడ్వొకేట్ జనరల్ నగరంలో ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందనీ ఇది కొంత దుర్లభంగా ఉన్నదని ముఖ్యమంత్రి అంతకుముందు చెప్పారు.

ప్రభుత్వం ఈ విషయంలో అడ్వొకేట్ జనరల్‌ను సంప్రదించి ఉన్నందున పరిశీలిస్తుందని అవసరమైతే సవరణ కూడా తీసుకువస్తుందని ఉపముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు.

శాసనసభ వచ్చేసారి సమావేశంలో గ్రామపంచాయతీ చట్టానికి సవరణ ప్రవేశపెట్టనున్నట్లు పంచాయతీరాజ్ మంత్రి శ్రీ జి. హయగ్రీవాచారి చెప్పారు.

భారత సహకారంతో థాయ్‌లాండ్‌లో పరిశ్రమల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

భారత థాయ్ సంస్థలు కలిసి థాయ్‌లాండ్‌లో రెండు పరిశ్రమలను ఏర్పాటు చేసాయని, మరి నాలుగు సంస్థలు ఏర్పాటు కానున్నాయనీ అధికార వర్గాల వారు చెప్పారు.

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వాటిలో ఒక ఉక్కు ఫ్యాక్టరీకూడా ఉన్నది. పరిశీలనలో ఉన్న వాటిలో సైకిళ్ళ ఫ్యాక్టరీ ఉన్నది.

రాష్ట్రపతి గిరి పర్యటన సందర్భంగా ఉభయదేశాల అధికారుల మధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగా ఆర్థికరంగంలో సహకారావకాశాలు అధికమైనాయి

భద్రాచల రాముని ఆదాయం లక్షా 44 వేలు

(ఆంధ్రభూమి విలేకరి) భద్రాచలం, ఏప్రిల్ 2

ఈ సంవత్సరం శ్రీరామనవమి ఉత్సవ సందర్భంలో స్థానిక శ్రీరామ దేవాలయానికి వచ్చిన ఆదాయం 1,44,932 రూపాయలు అయితే 1971లో శ్రీరామనవమికి వచ్చిన ఆదాయం 1,14,939 రూపాయలు సుమారు 29,792 రూపాయలు సంవత్సరం ఎక్కువవచ్చింది.

సికిందరాబాద్‌లో గీతోపన్యాసాలు

సికిందరాబాద్, ఏప్రిల్ 2

సికిందరాబాద్‌లోని శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయంవద్ద గల గీతాభవన్‌లో 13-4-72వరకు ప్రతిరోజూ ఉదయం7గంటల నుండి 8-30గంటలవరకు, రాత్రి 7 గంటలనుండి 9గంటలవరకు పూజ్యపాదులు శ్రీశ్రీశ్రీ గురూజీ హరిబాబుమహరాజ్ గీతోపన్యాసములు చేస్తారు.

ఎం.బి.బి.ఎస్ సెలక్షన్స్ ఫలితాల ప్రకటనలో జాప్యంపై విమర్శ

ఫీజు నష్టం కాకుండా ప్రవేశాలివ్వడానికి ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి) హైదరాబాద్ ఏప్రిల్ 2

ఎం.బి.బి.ఎస్‌లో ప్రవేశానికి ఎంపికైన విద్యార్థుల ఎంట్రన్స్ పరీక్షాఫలితాలు ప్రకటించటంలో జాప్యం కారణంగా ఇతర కోర్సులలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులు కట్టినఫీజు వృథాకాకుండా మెడికల్ కాలేజీలో చేరవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు నిన్న విధానసభలో హామీనిచ్చారు.

సిపిఐ సభ్యులు శ్రీయుతులు శ్రీకృష్ణ, వంకా సత్యనారాయణ స్వల్పవ్యవధి ప్రశ్నద్వారా ఈవిషయం చర్చకువచ్చింది.

అనేకమంది సభ్యులు విద్యార్థులకు జరిగిన నష్టాన్ని గురించి చెప్పగాముఖ్యమంత్రి జోక్యంచేసుకొని పైవిధంగా హామీ ఇచ్చారు

అసలు విద్యార్థిలోకంలో ప్రయోగాలకు ఒక అంతమంటూ ఉంటుందా అని శ్రీ ఎం నాగిరెడ్డి (సిపిఐ) ప్రశ్నించగా జీవితమే ఒక ప్రయోగమని మారుతున్న పరిస్థితులను అనుసరించవలసి ఉంటుందని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

వెనుకబడినతరగతులవారి విషయంలో ప్రభుత్వ ఉత్తర్వును హైకోర్టు పరిశీలనలో ఉన్న కారణంచేత పరీక్షాఫలితాల ప్రకటనలో ఆలస్యమైనదని ఆరోగ్యమంత్రి శ్రీ అన్సారి అసలు ప్రశ్నకు జవాబు చెప్పారు

ప్రవేశపరీక్షలు ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో సమంగా ఉంటాయా అని శ్రీ నారాయణరెడ్డి (ఇండి.) ప్రశ్నించగా రెండు ప్రాంతాలు వేర్వేరు యూనివర్సిటీల పద్ధతిలో ఉండడంమూలాన సామ్యం ఉండదని మంత్రి చెప్పారు

బి.ఎస్‌సి చదివిన వారికి ఎం.బి.బి.ఎస్ రెండవ సంవత్సరంలో ప్రవేశం ఇస్తారని సయ్యద్ హసన్ అడిగిన అనుబంధ ప్రశ్నకు జవాబుగా మంత్రిచెప్పారు.

విద్యార్థులు పరీక్షలో జరిగిన సెలక్షన్ తర్వాత ఎంట్రన్స్ పరీక్ష పేపరులోని కొన్ని పేపర్లని శ్రీ సి.వి.కె. రావు ప్రశ్నించగా ఈ పరీక్ష మంచి ఫలితాల నిస్తున్నదని మంత్రి చెప్పారు.

పొదుపు ఉద్యమంలో మహిళల నియామకం

ఢిల్లీలో కొత్త పథకానికి ప్రధాని ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

నగరాలలో నివసిస్తున్న విద్యావంతులైన మహిళలు తమ కుటుంబాల ఆదాయాలను వృద్ధిచేసుకొనటానికై చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ కార్యకర్తలుగా పనిచేసే పథకాన్ని ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీ నిన్న ఇక్కడ ప్రారంభించారు

దేశంలోని 122 నగరాలలోనూ,గృహిణులకు కుటుంబ బడ్జెట్‌ల ప్రాధాన్యతను తెల్పియజేసూ నెలసరిగా కొంత మొత్తాన్ని తప్పనిసరిగా పొదుపుచేసుకొన గలిగేట్లు "చిన్నతరహా పొదుపు ఉద్యమం కార్యకర్తలు"గా వ్యవహరించటానికి ఈ పథకం విద్యావంతులైన మహిళలకు శిక్షణనిస్తుంది

మహిళలు, సమాజసేవా సంఘాలూ ఈ ఉద్యమం ఏజంట్లుగా వ్యవహరించవచ్చు. వెయ్యి కుటుంబాలకు 6 గురు కార్యకర్తలు చొప్పున నియోగించి నెలసరిగా తాము వసూలు చేయించిన పొదుపు మొత్తాలపై 2 పాయింట్ 5 శాతం కమిషన్‌ను సంపాదించుకొనవచ్చు ఈ కార్యకర్తలే వసూలు చేసిన డబ్బునకు రసీదులిచ్చి ఆ మొత్తాలకు ఆయా వ్యక్తులపేర పోస్టాఫీసులలో జమచేసి ఆ "పాస్‌బుక్"లను తిరిగి ఆయా వ్యక్తులకు అందజేయగలిగేట్లుగా ఈ పథకాన్ని ఏర్పాటుచేయటం జరిగింది.

బర్మానుండి తిరిగి వచ్చినవారికై విశాఖలో పునరావాసం

విశాఖపట్నం ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

బర్మానుండి తిరిగివచ్చిన భారత జాతీయులకు పునరావాస కల్పనకై విశాఖపట్నంలో 4 లక్షల వ్యయంతో నిర్మించిన "నెహ్రూ బజార్"కు జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్.ఎన్. అచంట మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ నెహ్రూ బజార్ "మార్కెట్ నిర్మాణం వల్ల బర్మా నిర్వాసితులు తమంతట తాము జీవనాధారాన్ని ఏర్పాటు చేసుకొనగలరే కాక విశాఖపట్నం నగరవాసులు 2 లక్షల 70 వేల మందికి వివిధ వస్తువుల కొనుగోలు అవకాశాన్ని కల్గిస్తున్న "పూర్ణా మార్కెట్"పైగల భారాన్ని కూడా కొంతవరకూ తగ్గించినట్లు కాగలదని శ్రీ ఎస్ ఎన్. అచంట అన్నారు

కేంద్రప్రభుత్వం అందజేసిన పునరావాస కల్పననిధులతో బర్మానిర్వాసితులకై గృహాలు నిర్మించామనీ వారిలో కొందరికి జీవనాధారానికై ఆటోరిక్షాలు, రిక్షాలు కుట్టుమిషను ఉచితంగా అందజేశామనీ ఆయన అన్నారు

ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన మున్సిపల్ ఛైర్మన్ శ్రీ జి.వి. రమణ మాటాడుతూ నగరంలోని ఉషాలక్ష్మీ నగర్‌లో మరో మార్కెట్ నిర్మించనున్నామని తెలియజేశారు.

అల్పసంఖ్యాకవర్గానికి చెందిన మరొకరి నియామకం వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 2

అల్పసంఖ్యాక వర్గానికిచెందిన మరొకరికి రాష్ట్రమంత్రివర్గంలో స్థానం కల్పించే యోచన ప్రస్తుతానికి వాయిదా పడినట్లు కనిపిస్తున్నది

ఈ విషయంలో లోగడ ముఖ్యమంత్రి వాగ్దానంచేసూ ఆంధ్ర ప్రాంతానికిచెందిన ముస్లిమ్ ఒకరిని మంత్రివర్గంలో చేర్చుకొనున్నట్లు తెలిపిఉన్నది పాఠకులకు విదితమే

ఈ నెల 8తో విధానసభ బడ్జెట్ సమావేశాలు ముగిసేలోగా మరో మంత్రిని నియమించే అవకాశాలులేవని తెలుస్తున్నది. రాష్ట్ర మంత్రివర్గంలో ప్రస్తుతం 29 మంది సభ్యులున్నారు

హుజూరాబాద్ రైతులకు 2లక్షల రుణాలు పంపిణీ

(ఆంధ్రభూమి విలేకరి) హుజూరాబాద్, ఏప్రిల్ 2

వర్షాభావం కరవు పరిస్థితుల దృష్ట్యా హుజూరాబాద్ తాలూకా రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కరవు నివారణకై వ్యవసాయపు బావులలో పూడిక తీయుట వగైరా సన్నకారు రైతులకు నగదు రూపంలోసహాయం చేయడానికై ప్రభుత్వం 2 లక్షల రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది

హుజూరాబాద్ తహసీల్దార్ శ్రీ పి దయాకర్‌రావు గ్రామాలు సందర్శించి చిన్న రైతులకు రుణాలు పంపిణీ చేస్తున్నారు. ఈ తాలూకాలో ఇంత వరకు బీద సన్నకారు వ్యవసాయదారులకు 2 లక్షల 70 వేల రూపాయలమొత్తాన్ని పంచిపెట్టారు.

వక్ఫ్ చట్టానికి లిమిటేషన్ వర్తింపు జేస్తూ సవరణ

విధానసభకు బిల్లు సమర్పణ

(ఆంధ్రభూమి ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 2

వక్ఫ్ చట్టానికి లిమిటేషన్ కాలపరిమితిని వర్తింపజేసే బిల్లును వక్ఫ్ వ్యవహారాలుకూడా చూస్తున్న ఆరోగ్యమంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ నిన్న విధానసభలో ప్రవేశపెట్టారు.

వక్ఫ్ చట్టంక్రింద లిమిటేషన్ 1970 డిసెంబరు 31 నాటికి చెల్లిపోయింది.

వక్ఫ్ ఆస్తుల సర్వే కమిషనర్ పూర్తిచేసారు కాని హైకోర్టు స్టే ఉత్తర్వుల కారణంగా నివేదిక అమలు కాలేదు

1970 డిసెంబరు 31కి ముందు చర్య తీసుకోనటువంటి కేసులలో దావాలు వేయడానికి వక్ఫ్ బోర్డుకు అవకాశం కల్పించడం బిల్లు ఉద్దేశం

వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనపరచుకోవడానికి లిమిటేషన్ కాలాన్ని 1972 డిసెంబరు 31 దాకా పొడిగిస్తున్నారు.

పోస్టల్ స్టాంపులు ముద్రించే ముఠా అరెస్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

20 పైసల పోస్టల్ స్టాంపులను అక్రమంగా ముద్రించి దేశంలోని వివిధ ప్రాంతాలలో అమ్మకానికై పంచిపెడుతున్న ఆరోపణపై దేశవ్యాప్తంగా అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్న ముఠాలోని 12 మందిని పోలీసులు మొన్న అరెస్టు చేసారు.

ఈ స్టాంపులు ముద్రిస్తున్న ప్రింటింగ్ ప్రెస్‌పై పోలీసులు మొన్న రాత్రి దాడి జరిపి ఒకలక్ష 60 వేల రూపాయల విలువ గల స్టాంపులనూ యంత్రసామగ్రినీ స్వాధీనము చేసుకున్నారు.

స్థానిక పోస్టాఫీసులలో ఒకచోట దొంగ స్టాంపుల అమ్మకం జరుగుతున్నట్లు పోస్ట్ టెలిగ్రాఫ్ గూఢచారి విభాగం అధికారి అందజేసిన సమాచారంపై పోలీసులు ఈ దాడి నిర్వహించారు.

లెక్కకుమించిన డబ్బు పట్టుబడిన కారణంగా పోలీసులు ఇద్దరు పోస్టల్‌క్లర్కులను కూడా అరెస్టు చేసారు

చిన్నపాలెం గ్రామంలో అగ్నిప్రమాదం: డెబ్బై కుటుంబాల నిరాశ్రయం

విశాఖపట్నం, ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

శృంగవరపుకోట తాలూకా చిన్నపాలెం గ్రామంలో గత శనివారంనాడు పెద్దఅగ్నిప్రమాదం సంభవించగా 70 కుటుంబాలు నిరాశ్రయమైనాయి.

విశాఖపట్నం జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్.ఎన్. అచంట పెద్దఅగ్నిప్రమాద బాధితుల సహాయార్థమై 3,460 రూపాయలు మంజూరు చేసినట్లు ఇక్కడికి అత్యవసరంగా అందిన వార్తలు తెలియజేశాయి.

గజ్వేల్ సమితి గ్రామాలలో హరిజనులకు ఇళ్ళ స్థలాలు

గజ్వేల్ ఏప్రిల్ 2

గజ్వేల్ పంచాయతీ సమితికి చెందిన స్థాయీ సంఘాల సమావేశం ఇటీవలసమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్ రంగారెడ్డి అధ్యక్షతన జరిగింది.

సహకార పరిశ్రమల కార్యక్రమాల అభివృద్ధి రెండవ స్థాయీ సంఘం సమీక్షించింది.

సిరిగిరిపల్లి, అహమ్మదీపూర్, గిరిపల్లి, గిర్మాపూర్, అక్కారం మొదలైన గ్రామాలలో హరిజనులకు ఇళ్ళస్థలాల సేకరణ కార్యక్రమాలను ఐదవ స్థాయీ సంఘం ఆమోదించింది

సమితి పాతం గ్రామాలలోని బావులలో పూడికతీయుట నిమిత్తం నిధులనుండి 6 వేల రూపాయల వ్యయంతో వ్యవసాయపు పరికరాలు, కోళ్ళు పెంపకం కేంద్రాలలో వెయ్యి రూపాయల విలువైన కోళ్ళు మొదలైనవి కొనుగోలుకు ఏడవ స్థాయీ సంఘం మంజూరుచేసింది నాచారం జాతర సందర్భంగా మందులకొనుగోలుకు అయిన వ్యయాన్నిస్థాయీసంఘంమంజూరు చేసింది.

సిద్దిపేటలోని రెవెన్యూ అధికారి శ్రీ ఎమ్. రఫీక్‌ఖాన్, జిల్లా పశువైద్యాధికారి ఏడవస్థాయీ సంఘ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రగళ్ళ గ్రామంలో అగ్నిప్రమాదం: 18 ఇళ్లు దగ్ధం

(ఆంధ్రభూమి విలేకరి) భద్రాచలం ఏప్రిల్ 2

ప్రగళ్ళపల్లి గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో దాదాపు 18 ఇళ్లు దగ్ధమైనాయి.

సుమారు 20 కుటుంబాలకు నిలువనీడ లేకుండా పోయింది. ఇప్పటి వరకు అందిన సమాచారాన్నిబట్టి జరిగిన నష్టం సుమారు 20,000 రూపాయలు అయి యుండవచ్చునని అంచనా

ప్రమాదానికి కారణం తెలియలేదు.

ప్రమాద సమాచారం అందగానే బాధితులకు ఆహార సరఫరా తదితర అవసర వస్తువుల సరఫరా స్థానిక సబ్‌కలెక్టరు శ్రీ ఆర్ సి. సమాల్ అధ్వర్యాన జరుపబడినవి

ఉద్రిక్తత సడలింపుపై అస్సాం, నాగారాష్ట్రాల మధ్య ఒప్పందం

షిల్లాంగ్, ఏప్రిల్ 2 (యు.ఎన్.ఐ)

సరిహద్దులలో ముఖ్యంగా అమ్‌గురి-మొకోక్‌చుంగ్ ప్రాంతంలో ఉద్రిక్తత సడలింపునకు సంబంధించి అస్సామ్, నాగా రాష్ట్రాలమధ్య అధికారస్థాయిలో మొన్న తాత్కాలిక ఒప్పందం కుదిరినది.

తియోన్ నదినుండి దెసోయ్ నదివరకూ కల సరిహద్దులనుండి ఉభయ రాష్ట్రాలూ తమతమ సాయుధ పోలీసుబలాలనుమూడు మైళ్ళ వెనుకకు ఉపసంహరించుకోవాలని నిర్ణయించారు, ఉభయరాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులూ రెండు వేర్వేరు ఒప్పందాలపై సంతకాలు చేసారు.

మూడు-రోజులపాటు చర్చలు జరిగిన అనంతరం ఆ ఒప్పందం కుదిరినది.

నవజీవన నవోత్సాహాన్ని పొందుటకు

డాక్టర్ ఎమ్.ఐ చౌదరి (గవర్నమెంట్ రిజిష్టర్డ్) తో సంప్రదించండి:
సంప్రతింపు సమయము ఉ. 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు
రాయల్ డిస్పెన్సరీ
నవరంగ్ టాకీస్ ఎదుట, శాంబాగ్‌రోడ్ హైదరాబాద్

వివాహాలకు, శుభకార్యాలకు ప్రత్యేక కొత్త రకములు
ప్యూర్ సిల్క్ చీరెలు
బనారస్, కంచి, బెంగుళూరు, ఆర్ని, ధర్మవరం, చేనేతవస్త్రాలు
సూటింగులు, షర్టింగులు: టెరిన్, టెరివూల్, టెరికాటన్
విచ్చేయండి:
నీలకంఠం నర్సింలు
(సిల్క్ చేనేత వస్త్రాల వ్యాపారస్తులు)
సుల్తాన్‌బజార్, కోఠి, హైదరాబాద్ ఫోన్: 41907
(BAP)

విశిష్టమైన వస్తువులతో తయారైన కెనరా బ్రేక్ డ్రమ్‌లు ఏళ్ళ తరబడి పనిచేస్తూ ఎంతమాత్రము వికృతిని పొందవు. ఏక కేంద్రముగల బ్రేక్‌డ్రమ్‌తో బ్రేక్ షూ సమంగా అరుగుతుంది కాబట్టి సమానమైన బ్రేకింగ్ చర్యను కలిగిస్తుంది.
మౌలికమైన ఉపకరణాలుగాను బదలాయింపులకు విడి భాగాలుగానుకూడా కెనరా బ్రేక్‌డ్రమ్‌లు ఎంతో అనుకూలమైనవి. భద్రకరమగు నిశ్చితమైన బ్రేకింగ్‌కి కెనరా బ్రేక్‌డ్రమ్‌లను మించినవిలేవు.
కెనరా స్ప్రింగులను తయారుచేయువారే వీటి తయారీదారులు.

కెనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్ కొడియాల్‌బెయిల్, మంగళూరు-3

సురక్షితమగు నిశ్చితమైన బ్రేకింగ్‌కి అభయమూర్తి
కెనరా బ్రేక్ డ్రమ్‌లు



స్త్రీ పురుషులకు శుభవార్త
వివాహాలకు, శుభకార్యాలకు గొప్ప స్టాకు ఇప్పుడే వచ్చింది
కంచి, ధర్మవరం, ఆర్ని, బనారస్ బెంగుళూరుల నుండి
కొత్త నమూనాల చీరెలు
మరియు
ప్రముఖ మిల్లుల నుండి
షర్టింగులు, సూటింగులు
వచ్చాయి
బాంబే బాజార్
ఆబిద్ సర్కిల్, హైదరాబాద్
కొనేముందు తగ్గింపు ధరలతో మా ధరల పోల్చిచూడండి

హిందీ ప్రథమ పరీక్షా ఫలితాలు

HYDERABAD, April 2. The following are the provisional roll numbers of successful candidates in Hindi Prathama Examination conducted by Andhra Pradesh Hindi Prachar Sabha, Secunderabad in February 1972.

Merit list

1313 G. Lakshminarasimharao; 552 Bokka Nageshwar Rao; 1270 K. Lingam Rao.

First class

5 19 49 50 61 88 106 20 22 23
24 26 30 61 79 82 83 90 96 203
29 301 6 8 9 10 11 16 17 18 19
28 55 56 57 60 61 65 69 71 76 80
89 402 3 4 5 6 7 8 10 17 76 505
11 13 27 50 51 52 60 62 63 70 71
73 77 94 96 97 98 614 15 16 17
18 20 23 26 27 29 30 31 32 34 35
36 74 75 76 79 86 91 792 812
13 23 24 32 44 53 62 64 65 70 71
72 75 76 77 78 79 81 82 85 86 87
88 89 92 93 94 95 96 97 98 99 906
7 8 13 16 18 37 46 51 52 53 63 64
65 67 69 71 72 76 90 92 96 97.
1000 3 6 8 12 13 25 35 70 1102
7 12 32 34 43 58 73 1208 6 9
10 13 16 17 19 21 22 24 25 26 27
28 36 39 41 45 46 47 48 49 69 70
85 89 90 91 93 1300 7 8 10 11 12
13 14 15 16 17 18 19 21 22 24 28
35 36 37 98 1406 47 69 84 1516 41
42 49 61 72 98 1600 21 23 24 27 42
80 83 87 1738 54 82 1813
2053 64 69 71 72 73 80 84 2100
30 31 35 37 40 2201 4 39 74 75 77
78 79 80 81 84 99 2302 11 12 13
15 16 18 27 44 45 47 69 76 80 94
95 96 2459 64 72 93 2537 46 61
2616.

Second class

2 8 15 16 31 44 47 48 51 52 54
55 56 58 59 60 62 63 64 65 70 71
72 73 74 80 81 85 89 99 102 3 10
12 25 27 53 56 57 58 62 63 67 69
70 71 72 73 77 80 81 87 89 93 97
99 200 2 7 8 9 14 18 19 22 23 24
26 43 49 71 87 305 7 14 15 23 24
30 31 36 39 40 41 49 50 53 58 59
68 73 74 77 78 81 82 83 84 85 86
88 91 93 95 400 9 11 12 16 21 23
24 26 27 36 45 47 60 64 73 77 78
80 81 82 94 96 97 504 6 7 8 9 23
25 26 28 29 35 40 42 43 44 45 47
48 49 53 57 58 59 61 66 68 69 74
75 76 84 89 90 91 95 99 600 2 5
9 19 21 22 24 38 39 43 44 45 48
49 50 59 63 65 66 68 70 71 73 77
78 80 81 87 89 90 93 97 98 99 704
7 8 9 13 17 27 28 37 39 48 52 53
57 58 59 62 71 74 81 83 84 85 87
94 95 96 97 99 800 1 3 4 5 8 9 10
11 17 20 22 25 26 27 29 30 31 35
36 37 38 39 41 42 43 45 46 47 48
49 50 51 52 54 55 56 63 66 69 73
74 80 84 90 900 1 2 3 4 10 15 33
34 36 43 47 54 55 56 60 68 70 73
74 75 82 83 84 85 87 88 93 94 95
99.
1001 2 10 14 16 22 23 26 33 36
41 44 47 52 63 65 73 79 80 81 85
94 95 96 1104 6 8 14 15 16 18 19
22 24 25 26 31 33 35 36 40 41 52
54 57 63 66 74 75 85 96 1204 5 8
14 15 18 20 23 30 33 35 37 38 40
42 44 50 51 52 65 67 77 79 81 86
87 96 97 98 99 1301 2 3 4 6 9 20
25 26 27 29 44 52 53 55 70 79 82
89 95 97 1409 12 16 18 33 41 42
43 46 55 56 58 59 61 64 65 66 67
68 73 74 75 76 77 80 82 83 85 86
87 88 89 90 92 94 95 1503 8 9 13
14 17 18 19 20 21 22 23 24 28 29
36 37 38 40 45 46 48 50 53 55 56
57 58 59 60 62 63 64 66 71 74 77
78 79 84 87 89 95 96 97 99 1606
13 14 15 16 20 22 29 30 31 33
36 45 46 52 53 55 59 62 63 69 74 75
76 82 1703 17 25 28 33 34 35 39
42 46 49 53 55 57 59 61 63 66 67
77 83 1814 15 18 24 25 28 32 35
41 43 69 87 1900 1 2 3 14 26 28
38 46 56 65 73 74 75 80 81 84 85
88.
2030 7 8 18 46 48 49 51 56 57
58 61 63 66 68 70 74 75 76 77 78
79 82 83 85 86 87 88 90 91 96 97
2102 11 18 20 23 24 32 33 34 36
39 41 50 51 52 55 73 2200 5 7 17
25 28 31 32 34 35 41 50 67 72 82
83 85 88 91 2301 5 6 14 17 19 21
24 28 35 37 38 39 41 42 43 46 52
54 55 66 68 70 75 78 79 81 84 86
97 98 99 2409 11 13 15 23 28 38
41 43 45 46 52 54 58 62 63 65 66
68 69 70 73 74 76 78 82 86 92 96
2501 32 33 34 38 39 40 42 44 51
54 56 59 91 96 2615 17.

Third class

3 7 9 10 11 13 18 20 21 22 23
24 25 26 27 28 29 30 32 33 34 35
36 37 38 39 42 45 53 57 66 67 68
69 76 77 79 86 91 93 97 98 101
7 9 11 13 14 15 17 19 21 31 32 54
60 64 65 66 68 74 75 76 78 84 85
88 91 94 98 201 4 10 13 16 17
21 25 37 38 40 42 44 46 47 48 51
60 63 64 65 70 73 75 79 80 81 84
91 92 95 97 98 99 300 2 3 21 27
29 32 33 34 37 38 43 44 45 46 48
51 52 54 66 70 90 92 94 97 98 99
415 18 19 20 22 25 28 30 39 41
43 44 46 51 52 53 54 55 56 58 61
62 65 66 68 70 75 84 85 88 89 99
502 3 10 12 14 15 16 18 19 20 21
22 24 30 31 32 33 36 37 41 46 54
55 65 72 88 92 93 601 3 4 8 12
40 41 42 46 47 51 52 55 57 58 60
61 64 69 72 83 84 85 88 92 95 96
705 6 10 11 12 14 15 16 18 19 20
25 26 33 36 38 40 47 49 50 51 54
56 60 63 64 65 66 67 69 70 72 73
75 76 78 79 80 82 86 89 91 93 98
802 6 13 16 28 33 59 60 68 83 905
9 11 12 14 17 19 20 22 23 25 28
29 31 32 35 38 42 45 59 62 66 78
80 81 86 89.
1007 9 19 20 24 27 28 29 30 32
37 38 40 42 45 49 50 53 54 55 56
57 58 59 60 61 62 64 66 67 68 69
72 75 76 77 78 82 83 84 87 89 90
91 93 1101 3 5 9 10 11 20 21 27
28 37 45 47 48 49 50 51 55 56 59
72 80 88 89 90 92 96 98 99 1200
7 11 12 29 31 32 56 58 62 63 66
68 71 74 75 76 80 88 94 1305 23
38 40 41 42 43 47 48 49 50 51 56
57 59 60 61 66 67 68 69 71 73 74
75 76 77 78 81 90 94 96 1402 3 4
7 8 11 13 17 20 30 32 35 38 39 40
43 48 49 50 51 52 53 54 57 60 62
63 70 71 72 78 79 81 96 97 1501
2 5 6 7 10 12 15 25 26 27 30 31
32 33 34 35 43 44 47 51 52 65 67
63 69 70 73 80 82 83 85 88 91 92
93 94 1601 2 3 5 7 8 17 18 19
28 32 34 35 37 38 40 41 43 47
57 60 61 65 67 68 72 73 79 88
89 91 92 94 96 98 1705 6
7 8 15 18 19 26 27 29 30 32 40
41 43 44 45 47 48 51 56 62 64 65
69 70 71 72 74 76 78 80 81 84
87 88 90 92 94 97 98 1802 3 9 10
11 12 21 22 23 27 30 37 38 39 42
58 59 61 63 65 68 70 72 73 74 76
81 86 88 91 96 1904 5 6 7 10 11
12 13 15 22 24 25 27 30 32 33 35
41 43 44 47 48 50 58 60 62 64 68
71 72 76 77 78 79 82 83 85 87 94
95 96 97 98 99.
2000 1 2 6 9 10 11 12 13 15 16
19 21 22 23 24 25 26 27 28 29 41
45 54 59 60 81 93 2103 5 6 10 14
17 21 22 25 26 28 29 42 43 45 46
48 49 54 58 60 64 65 67 69 71 72
74 77 79 80 82 89 96 97 2203 6 8
12 13 18 24 26 27 29 30 33 43 45
48 49 55 63 70 71 73 76 87 90 93
94 97 98 2300 3 8 20 22 23 25 26
30 31 36 40 51 53 56 57 59 61 64
65 71 72 74 77 82 83 83 2402 10
14 19 21 22 35 36 37 39 40 47 48
53 55 56 57 60 61 67 79 80 83 85
87 97 99 2502 3 4 5 8 9 12 13 15
16 18 30 31 35 36 41 45 47 49 50
55 57 58 62 63 73 87 88 89 90 92
94 95 97 98 99 2607 12 13 14.

The results of Jinnur and Wedengi, Dist. West Godavari are withheld.

ప్రధాన నగరాల విమానాశ్రయాలపై కొత్త సంస్థ ఆధిపత్యం

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (యు.ఎన్.ఐ)

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు విమానాశ్రయాల యాజమాన్య బాధ్యతను కేంద్ర ప్రభుత్వం పౌర విమానయానశాఖ అధికార్యం నుండి తొలగించి నూతనంగా ఏర్పాటుచేసిన అంతర్జాతీయ విమానాశ్రయ నిర్వహణ సంస్థకు ఒప్పగించింది

కేంద్ర యాత్రా వ్యవహారాలూ, పౌర విమానయానశాఖల మంత్రి శ్రీ కరణ్ సింగ్ నిన్న ఢిల్లీ విమానాశ్రయంవద్ద జరిగిన సభలో ఈ నిర్వహణ బాధ్యతను అంతర్జాతీయ విమానాశ్రయ నిర్వహణ సంస్థకు ఒప్పగించారు.

వెన్నచేడులో శ్రీరామ నవమి ఉత్సవాలు

ఎర్గి ఏప్రిల్ 2

కర్గి సమితిలోని వెన్నచేడు గ్రామంలోని రామాలయంలో గత నెల 28న శ్రీరామ నవమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి

కల్యాణ మహోత్సవాన్ని రథోత్సవాన్ని వేలాది భక్తులు సందర్శించారు

గ్రామ సర్పంచ్ శ్రీ దశరథరెడ్డి శ్రీయుతులు నారాయణరెడ్డి సుధాకరరెడ్డి, బలవర్ధనరెడ్డి మున్నగువారు ఈ ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు

శాసన సభ్యుడు శ్రీ కె. రామిరెడ్డి ఉత్సవాలకు హాజరయ్యారు

ఈ సందర్భంలో సహపంక్తి భోజనాల అనంతరం చలన చిత్ర ప్రదర్శన జరిగాయి

మెట్టుగూడలో శ్రీరామ నవమి ఉత్సవాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్ ఏప్రిల్ 2

కొత్త మెట్టుగూడ కేశవనగర్ సాంస్కృతిక సంఘం పక్షాన మూడు రోజుల పాటు జరిగిన శ్రీరామనవమి ఉత్సవాలు ఇటీవల ముగిశాయి

కుమారి ఎస్. సరళ ప్రార్థనా గీతంతో ఉత్సవాలు ప్రారంభమయినాయి. కాలనీకి చెందిన పిల్లలు "పాదుకా పట్టాభిషేకం నాటకాన్ని ప్రదర్శించారు

కుమారి కె. ముకేశ్వరి పాత్రధారులను పరిచయం చేశారు

సంఘ కార్యదర్శి శ్రీ పి. వెంకటరావు వందన సమర్పణ చేసారు.

తెలంగాణా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల ఆధ్వర్యాన ఇటీవల సాంస్కృతిక ప్రదర్శనలు జరిగినప్పటి దృశ్యాలు.

రైల్వే ఆస్తుల దొంగతనం అరికట్టటానికై ఆకస్మిక పోలీసు దాడులు

గూఢచారి శాఖ డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ వివరణ

విజయవాడ ఏప్రిల్ 2 (పి.టి.ఐ.)

విజయవాడ—మద్రాసు విజయవాడ—హైదరాబాద్ రైలు మార్గాలలో టెలిఫోన్, టెలిగ్రాఫ్ వార్తా ప్రసారాలకు భంగంచేసూ రాగితీగలను తెంపి తీసుకొని పోతున్న దొంగల ముఠాల బెడదను అరికట్టటానికై పోలీసుశాఖ సమగ్రవంతమైన చర్యలు తీసుకుంటున్నదని గూఢచారి విభాగం డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ ఎమ్. వి నారాయణరావు చెప్పారు.

రాగితీగల దొంగతనాన్ని నిర్మూలించి దొంగలను అరెస్టు చేయటానికై ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు పోలీసు శాఖలు పరస్పర సహకార పూర్వక చర్యలు పారంభించాయని శ్రీ నారాయణరావు పి టి ఐ. ప్రతినిధికి చెప్పారు

రైళ్లలో దొంగతనాలు జరుగకుండానూ రైల్వే స్టాక్ యార్డులలోని రైల్వే ఆస్తుల దొంగతనం సాధ్యం కాకుండానూ చూసేందుకై రైల్వే పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నారని ఆయన తెలియజేశారు

తమిళనాడులో ఉభయ కాంగ్రెస్‌ల విలీనం ప్రసక్తిలేదని ప్రకటన

మద్రాసు ఏప్రిల్ 2 (యు. ఎన్ ఐ)

తమిళనాడులో ఉభయ కాంగ్రెస్‌ల విలీనం ప్రసక్తి లేదని తమిళనాడు అధికార కాంగ్రెస్ కమిటీ పేర్కొన్నది.

ఇతరపార్టీ దేనితోనైనా విలీనంగురించి చర్చలు జరిపే బదులు, పార్టీ ఆశయాలకు సంబంధించిన కార్యక్రమంపై కృషి జరపాలని పార్టీ అడ్‌హాక్ కమిటీ సభ్యులు అభిప్రాయపడినట్లు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎ పి. సి. వీరబ్రహ్మ విలేకరులతో చెప్పారు

డి. ఎం. కె తో సంబంధాల తెగతెంపులను రాష్ట్ర అధికార కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ ఆమోదించినది.

ఈ నిర్ణయం తిరుగులేనిదని ఇక మీదట పార్టీ రాష్ట్ర శాఖ స్వయం పరిపోషణా ప్రతిపత్తి కావాలన్న డి ఎం. కె కోర్కెకు వ్యతిరేకంగా ప్రచారం సాగిస్తుందని అడ్‌హాక్ కమిటీ సమావేశంలో నిర్ణయించారు

నేడు జరిగిన అడ్‌హాక్ కమిటీ సమావేశానికి కేంద్ర మంత్రులు శ్రీయుతులు సి. సుబ్రహ్మణ్యం మోహనకుమారమంగళం హాజరయ్యారు.

దేశంలో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను సవాల్ చేసూ తమిళనాడు ప్రతిపక్ష కాంగ్రెస్ ఒక తీర్మానం ఆమోదించిన దృష్ట్యా ఈ తీర్మానాన్ని ఆమోదించిన వారిలో శ్రీ కామరాజ్ కూడా ఉన్న దృష్ట్యా ఉభయ పార్టీల విలీనం సాధ్యం కాదని అధికార కాంగ్రెస్ రాష్ట్ర శాఖ సభ్యులు అభిప్రాయ పడినారు

ఇతర పార్టీలతో విలీనానికి, వాటి సహాయం పొందడానికి కృషిచేసే బదులు తమ పార్టీ ప్రజాహిత కార్యక్రమాల ప్రచారానికి కృషి చేసుందని శ్రీ వీరబ్రహ్మ చెప్పారు.

"విభిన్న రాజకీయ సిద్ధాంతాలు గల పార్టీలతో కలగా పులగం కావాలనే ఉద్దేశ్యం మాకులేదు." అని ఆయన అన్నారు.

ఏప్రిల్, మే నెలలలో తమ పార్టీ ప్రాంతీయ, రాష్ట్ర సమావేశాల ద్వారా ప్రజలకు తమ కార్యక్రమాలను విశదీకరిస్తామని ఆయన అన్నారు.

తమిళనాడులో పార్టీఎన్నికలు జూన్‌లో జరుగుతాయని ఆయన అన్నారు.

భిలాయ్ ఫ్యాక్టరీవద్ద ప్రైవేటు సంస్థలో అక్రమనిల్వల స్వాధీనం

రాయ్‌పూర్, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

భిలాయ్ సమీపంలోని కుర్షిపార్‌వద్ద ప్రైవేట్ యాజమాన్యంలోని స్టీల్ ట్రేడింగ్ కార్పొరేషన్ గిడంగిపై పోలీసులు మొన్న దాడిజరిపి 2 లక్షల విలువగల 2 వందల టన్నుల ఫెర్రో మాంగనీస్ ఫెర్రోసిలికాలను స్వాధీనం చేసుకున్నారు

స్టీల్ తయారీలో ముడి పదార్థాలుగా ఉపయోగించే ఈ ఫెర్రోమాంగనీస్ ఫెర్రో సిలికాలు స్టీల్ ట్రేడింగ్ కార్పొరేషన్ గిడంగిలో మామూలు అవసరాలకు పనికిరాని వస్తువుల మధ్య దొరికాయి వీటిని కార్పొరేషన్ భిలాయ్ ఉక్కు కర్మాగారంనుండి కొనుగోలుచేసింది

ఈ దాడి జరిపిన పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బలదేవ్‌రాజ్ ల్యూథ్రా పి.టి.ఐ ప్రతినిధితో మాట్లాడుతూ రైళ్ళ వ్యాగన్లలో ఈ కార్పొరేషన్ పంపుతున్న వస్తువులన్నిటినీ సోదాచేసేటట్లుగా ఏర్పాటు చేశామనీ, ప్రభుత్వ ఆస్తుల దొంగతనానికి సంబంధించిన ఈ కేసును చాలా కష్టంగా పరిశీలిస్తున్నామనీ చెప్పారు.

స్టీల్ కార్పొరేషన్ గిడ్డంగివద్ద ప్రస్తుతం పోలీసులను కాపలా ఉంచారు. కాని ఇంత వరకు ఈ సందర్భంగా ఎవ్వరినీ అరెస్టు చెయలేదు.

మహబూబ్‌నగర్ లో మంచినీటి వసతులకై లక్ష మంజూరు

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2

మహబూబ్‌నగర్ జిలాలో కరువు నివారణ పనులకై 11 లక్షల రూపాయల మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందనీ, అందులో లక్షరూపాయలు మంచినీటి సదుపాయాలకు కేటాయించడం జరిగిందనీ ఇటీవల జిల్లాకలెక్టర్ శ్రీ ఎమ్. అనదుల్లా సయీద్ పత్రికావిలేకరులకుతెలియజెసారు. మంచినీటి వసతులు కలుగచేయడానికై ప్రతిపాదనలు పంపవలసినదిగా అయాశాఖలకు జిల్లాకలెక్టర్ విజ్ఞప్తి చేసారు

అవినీతి ఆరోపణపై సహకార శాఖ అధికారి అరెస్టు

కాకినాడ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

రాపూర్ నివాసి పి. మూలస్వామికి ఒక సర్టిఫికెట్‌ను ఇవ్వడానికి 150 రూపాయల లంచం తీసుకున్నందుకు కాకినాడ భూమి తనఖాబ్యాంకు సహకారశాఖ సబ్‌రిజిస్ట్రార్ డి. రామమూర్తిని నిన్న అవినీతి నిరోధక శాఖవారు అరెస్టు చేశారు. రామమూర్తిని తర్వాత బెయిలుపై విడుదల చేశారు. ఈ కేసు దర్యాప్తు జరుగుతున్నది.

ఆహారధాన్యాల రవాణా ఏర్పాట్లపై బంగ్లాదేశ్ అధికారులతో చర్చలు

ఢాకా. ఏప్రిల్ 2 (పి.టి.ఐ., యు.ఎన్.ఐ)

భారత దేశంనుండి బంగ్లాదేశ్‌కు ఆహార ధాన్యాల రవాణాకు సంబంధించిన వివరాలపై భారతదేశం నుండి వచ్చిన ఆహార ధాన్యాల కార్పొరేషన్ ప్రతినిధివర్గానికి, బంగ్లాదేశ్ అధికారులకుమధ్య విన్నచర్చలు జరిగాయి.

భారతదేశం సరఫరాచేయదలచిన ఐదు లక్షల టన్నుల ఆహార ధాన్యాలలో మిగిలిన మూడున్నర లక్షల టన్నులను మే ఒకటవ తేదీకి పూర్వమే రవాణా చేయగలమని భారత ప్రతినిధివర్గం హామీ యిచ్చినది

ఆహార ధాన్యాలను రవాణా చేయడంలో ఎదుర్కొంటున్న కొన్ని యిబ్బందులపై కూడా చర్చలు జరిపారు. పడవలద్వారా, రైళ్ళ ద్వారా రోడ్డుమీదుగా ఆహారధాన్యాల రవాణాకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన కార్యక్రమాన్ని ఒకటి రెండు రోజులలో సిద్ధం చేయగలరని భావిసున్నారు.

ఆహార ధాన్యాలకొరత తీవ్రరూపం దాల్చిన రాజషాహి జిల్లాకు సుమారు నలభై టన్నుల ఆహార ధాన్యాలను రెడ్‌క్రాస్ విమానంలో నిన్న హుటాహుటిన తరలించారు రసీ అహారం పొట్లాలను విమానంనుండి జారవిడవడానికి ఏర్పాటు చేశారని బంగ్లాదేశ్ ఆహారశాఖ మంత్రి ఫణిభూషణ ముజుందార్ చెప్పారు.

యోగాభ్యాసంపై రేపు ఆకాశవాణి కార్యక్రమం

హైదరాబాద్,ఏప్రిల్ 2

ఈ నెల 4వ తేదీ ఉదయం 7-20 గంటలకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ యోగ శిక్షకుడు శ్రీ నేమాని జగన్నాథరావుతో "ముఖాముఖి" పరిచయ కార్యక్రమాన్ని ప్రసారంచేసుంది

యోగాభ్యాసాన్ని గూర్చిన ప్రశ్నోత్తరాలు ఈ కార్యక్రమం ముఖ్యాంశంగా ఉంటుంది.

శివాజీ యువజన సంఘం

హైదరాబాద్ ఏప్రిల్ 2

బోలక్‌పూరులోని శివాజీ యువజనసంఘం సమావేశం శ్రీ పి వెంటయ్య అధ్యక్షతన నిన్న జరిగింది. కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికయారు.

అధ్యక్షుడు జి. శంకర్‌రావు ఉపాధ్యక్షుడు బి నతయ్య, పి కృష్ణ, బి హనుమనంతరావు ప్రధానకార్యదర్శి పి పాండు సహాయ కార్యదర్శి సిద్ధిలింగము ఆర్గనైజర్లు ఎం. విజయ కుమార్, సి. యాదగిరి కిష్టయ్య, ని బాల్‌రాజు ని హెచ్. ఎల్లప్ప కోశాధికారులు సి. ప్రతాప్ పి. ప్రేమ్‌నాథ్ సభ్యులు సి. సుదర్శన్ ఎల్లప్ప యన్. కిష్టయ్య జి. హనుమంతు బీరప్ప కృష్ణ యస్. బాలప్ప వి. సత్యనారాయణ యన్. పాండు బి. వరసింహారావు బి. లక్ష్మీనారాయణ ఎ యాదగిరి వెంకట్.

అల్విన్ సాంస్కృతిక సంఘం

హైదరాబాద్, ఏప్రిల్ 2

సనత్‌నగర్‌లోని అల్విన్ సాంస్కృతిక సంఘం కార్యవర్గ సభ్యులుగా ఇటీవల ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ బి. ఎఫ్ డిత్తియా (మేనేజింగ్ డైరెక్టరు), ఉపాధ్యక్షుడు శ్రీ జె. రాబిన్ అలెగ్జాండర్(ప్లాంట్ మేనేజర్) కార్యదర్శి శ్రీ బి అప్పారావు సంయుక్త కార్యదర్శి శ్రీ బి వి రామచందరావు, కోశాధికారి శ్రీ డి. హెచ్ థామ్సన్ మరి8 మంది సభ్యులు.

జాతీయ క్రైస్తవమండలి సికిందరాబాద్ శాఖ కార్యవర్గం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఏప్రిల్ 2

భారత జాతీయ క్రైస్తవ మండలి సికిందరాబాద్‌శాఖ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు.

శ్రీయుతులు ఎస్. జాన్‌దేవదానం (అధ్యక్షుడు) జేవియర్, క్రైస్ట్‌కరుణాకర్ (ఉపాధ్యక్షులు) ఎస్. కె. ప్రభాకర్ (ప్రధాన కార్యదర్శి) ఎం. క్రిస్టోఫర్ మాన్యూల్ ఇ. విక్టర్‌దాస్ (సంయుక్త కార్యదర్శులు) కె. జె. సైమన్, పి. సుదర్శన్(ఆర్గనైజింగ్ కార్యదర్శులు)కాంప్బెల్ సోమసుందర్ (కోశాధికారి) కె. నంద కుమార్, డి. సుధాకర్, లెస్లీ ఆండ్రూస్ బి. పాల్ విద్యాసాగర్, జె. ప్రభునాథ్, జి దేవకుమార్, కె. శామ్యూల్ హెన్రీ (కార్య నిర్వాహక సభ్యులు)

నేరస్థుల జాబితాలో ఒరిస్సా గవర్నర్

కటక్ ఏప్రిల్ 2 (యు. ఎన్. ఐ)

పోలీసులు నిఘాలో ఉంచుకొనవలసిన నేరస్థుల జాబితాలో ఒరిస్సా గవర్నర్ శ్రీ జోగేంద్రసింగ్ పేరు ఇటీవలవరకు ఉండేది అయన గవర్నరుగా కొంతకాలం కొనసాగిన అనంతరం మాత్రమే ఆ జాబితా నుండి అయన పేరు తొలగించారు

నిన్న ఒరిస్సా పోలీసుల పోలీస్ పతాక ప్రధానోత్సవం సందర్భంగా జరిగినపెరేడ్‌లో గవర్నర్ శ్రీ జోగేంద్రసింగ్ ప్రసంగిసూ పై విషయాన్ని వెల్లడించారు. దాదాపు స్వాతంత్ర్య సాధన కాలం వరకూ తాను స్వాతంత్ర్య ఉద్యమంలో శిక్ష అనుభవిసూనే ఉన్నానని అది వల్లనే ఇటీవల వరకూ తన పేరు నేరస్థుల జాబితాలో కొనసాగుతూ వచ్చిందని అయన చెప్పారు

సింగరేణి కాలరీస్ కార్మిక నాయకుల నిరశన దీక్ష

కొత్తగూడెం, ఏప్రిల్ 2 (పి టి ఐ)

బదిలీ కార్మికుల నియామకాలను ఖాయంచేయాలని ఇతర కార్మికులకు నిబంధనల మేర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కార్మికసంఘం (ఎ ఐ టి యు. సి) నాయకులు శ్రీ వి. రాజేశ్వరరావు వి రామచందర్ సంపత్ రావు నిన్న ఉదయం నుండి ఇక్కడ జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష ప్రారంభించారు

అవినీతి నేరాలకు శిక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

అవినీతి, మోసం నేరాలకు 11 మంది ప్రభుత్వ ఉద్యోగులు 15 మంది ప్రయివేటు వ్యక్తులపై కేంద్ర నేరపరిశోధనా సంస్థ ఫిబ్రవరి నెలలో అభియోగాలను మోపినది ఫిబ్రవరి నెలలో 28 మందికి అవినీతి నేరాలకుగాను శిక్షలు పడినవి ఈ శిక్షలుపడిన వారిలో ఒక గెజిటెడ్ ఆఫీసరు 1? మంది నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు, మిగతావారు ప్రయివేటు వ్యక్తులు.

56 కేసులలో 9 మంది గజిటెడ్ ఆఫీసర్లను 53 మంది ఉద్యోగులకు డిపార్ట్‌మెంటల్‌గా శిక్షలు వేశారు

నిరుద్యోగం నివారణకు పరిశ్రమల అభివృద్ధికై పశ్చిమబెంగాల్ చర్చలు

కలకత్తా ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను తగ్గించడానికై జిల్లాలలో కొత్తపరిశ్రమల స్థాపనకు అనుకూలంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పంపిణీకి సంబంధించిన పరిస్థితిని అభివృద్ధి పరచే రీతిలో పశ్చిమ బెంగాల్ అభివృద్ధి కార్యక్రమాల ప్రాధాన్యక్రమంలో తగిన సవరణలు చేస్తారు విద్యుచ్ఛక్తి రంగానికి అదనపు నిధుల కేటాయింపునకు అనుగుణంగా మార్పులు, చేర్పులు జరుగుతాయి.

కేంద్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ఉక్కు పరిశ్రమలశాఖమంత్రి శ్రీ మోహనకుమారమంగళంనిన్నయిక్కడ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరేతో రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికపై రెండున్నర గంటలసేపు చర్చలు పరిపారు

అభివృద్ధి పథకాల అమలుకు అవరోధంగా ఉన్న వస్తువులకొరత సమస్యపై చర్చించామని ముఖ్యమంత్రి శ్రీరే అతర్వాత విలేకరులతో చెప్పారు

ఆలంపల్లి గ్రామం బావిలో శవం

(ఆంధ్రభూమి విలేకరి)

వికారాబాద్. ఏప్రిల్ 2

వికారాబాద్ గ్రామపంచాయతీకి చెందిన ఆలంపల్లి గ్రామంలో 65 సంవత్సరాల ప్రాయంగల ఆశిరెడ్డి అనేవ్యక్తి శవం గత గురువారంనాడు అయన స్వంత వ్యవసాయపు బావిలో కనుపించింది.

తన స్వంత పొలానికి నీరుపెట్టాలని విద్యుత్ మోటారు పంపుసెట్టు ప్రారంభించడానికై వెళ్ళి చీకటిలో కాలుజారి బావిలో పడిపోయాడనీ, మూడడుగుల నీరు మాత్రమే ఉన్న ఆబావిలో అతనితలకు బలమైన దెబ్బతగిలి తక్షణమే మృతిచెందాడనీ, ఆయన మృతివల్ల అయన మనుమని వివాహం ఆగిపోయిందనీ తెలుస్తున్నది

షెడ్యూలుకులాల హక్కుల సంరక్షణ సంఘం చౌసీనాదె అలీబేగ్‌శాఖ

హైదరాబాద్. ఏప్రిల్ 2

షెడ్యూలు కులాల హక్కుల సంరక్షణ సంఘం చౌసీనాదె అలీబేగ్‌శాఖ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ ఎన్ ఆర్. పోశల అధ్యక్షతన జరిగింది. ఈ క్రిందివారిని 1972వ సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ ఎమ్. బాబురావు,ఉపాధ్యక్షుడు: శ్రీ ఎస్, పురుషోత్తం,కార్యదర్శి శ్రీ జి రాంరాజ్ సంయుక్త కార్యదర్శి: శ్రీ డి రాంచందర్, కోశాధికారి: శ్రీ ఎస్. శంకర్.

1969-70లో కేంద్ర సివిల్ ఉద్యోగుల సంఖ్య 43 వేల పెరుగుదల

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ, పిటిఐ)

కేంద్ర ప్రభుత్వ సివిల్ ఉద్యోగుల సంఖ్య 1969-70లో 43వేలు అంటే 1.0 శాతం పెరిగింది

1970 మార్చి 31న మొత్తం 28,41,100 మంది ఉద్యోగులు ఉన్నారు వీరిలో 26,[illegible],?00 మంది రెగ్యులర్ ఉద్యోగులు మిగతావారు నాన్‌రెగ్యులర్ సిబ్బంది

కేంద్ర కార్మికమంత్రిత్వశాఖకు చెందిన ఉపాధికల్పన అండ్ శిక్షణ డైరెక్టర్ జనరల్ నివేదికలో ఈ వివరాలు వెలువడినాయి 1969-70లో మహిళా ఉద్యోగుల సంఖ్య 68,889 ఉన్నది వీరి సంఖ్య అంతకు ముందు సంవత్సరం కంటే 8 శాతానికి పైగా పెరిగింది 18,19,[illegible] మంది ఉద్యోగులు 100-149 రూపాయల వేతనపు స్కేలుతో ఉన్నారు

కేంద్ర ఉద్యోగులు మొత్తంలో రైల్వేలలో 51.9 శాతం. రక్షణశాఖలో (పౌర ఉద్యోగులు) 17.8 శాతం, హోం వ్యవహారాల శాఖలో 14.1 శాతం ఆర్థికశాఖలో 4.4 శాతం ఉన్నారు

ఈ నాలుగు మంత్రిత్వశాఖలలోను మొత్తంలో 88 శాతం ఉద్యోగులు ఉన్నారు.

రెగ్యులర్ ఉద్యోగులలో 72.2 శాతం పర్మనెంట్ ఉద్యోగులు.

మొత్తం ఉద్యోగులలో 97 శాతం మూడవ తరగతి నాల్గవ తరగతి ఉద్యోగులు ఉన్నారు మొత్తం ఉద్యోగులలో 51,294 మంది మాత్రమే గెజిటెడ్ ఉద్యోగులు, అంటే సుమారుగా ప్రతి 51 మంది నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు ఒక గెజిటెడ్ ఉద్యోగి ఉన్నారు.

పాకిస్తాన్ కు బ్రిటన్ నుండి 180 లక్షల రుణం

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్‌లో తర్బేలాడాము నిర్మాణానికై బ్రిటన్ అదనంగా 180లక్షల రూపాయల రుణం మంజూరుకు సంబంధించిన ఒప్పందంపై ఇస్లామాబాదులో నిన్న సంతకాలు జరిగాయని [illegible] ప్రకటించినది

ఈ రుణానికి ఏడు శాతం వడ్డీ. తర్బేలా డాం నిర్మాణానికి బ్రిటన్ ఇంత వరకు 117 కోట్ల రూపాయలు రుణంగా యిచ్చినది

శివరాంపల్లి హైస్కూలులో సహృద్భావ దినోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్ ఏప్రిల్ 2

పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘనాయకుల మధ్య సౌభ్రాతృత్వ సాధనకై శివరాంపల్లి జిల్లా పరిషత్తు హైస్కూలులో ఇటీవల సహృద్భావ దినోత్సవం జరిపారు

పాఠశాలలో చదువు పూర్తి చేసుకొని వెళ్ళిపోతున్న విద్యార్థులకు ఈ సందర్భంగా వీడ్కోలు చెప్పారు

వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీచేశారు

శ్రీయుతులు కె శేషగిరిరావు ఎం. మల్లికార్జునరావు తదితరులు ప్రసంగించారు.

అతర్వాత గాంధీజీ జీవితంపై బొమ్మలాట ప్రదర్శనను బంగ్లాదేశ్ విముక్తికి సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రాలను ప్రదర్శించారు సాంస్కృతిక ప్రదర్శనలు కూడా జరిగాయి

ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె శ్రీధర్ అధ్యక్షత వహించారు

సుఖజీవనము గడుపుటకు



మీరు నిరుత్సాహముగాను బలహీనముగాను చాలా సంవత్సరాల నుండి బాధపడుతున్నట్లయితే ఈ రోజే మీరు డా॥ చౌహాన్ జి డి రాజ్‌పుత్ ప్రసిద్ధిగాంచిన సుఖరోగములను బాగుచేయుటలో 48 సం॥ అనుభవమున్నది పురుషుని బలహీనతను మందులద్వారా మరియు అత్యాధునిక పరికరములతో గ్యారంటీగా బాగు చేయబడును దూరపు జిల్లాలవారి సౌకర్యార్థం

దవాఖాన ఆదివారము నాడు కూడా తెరచి యుండును సమయము: ఉ॥ 8-00 మొ॥ రా॥ 9-00 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్ Estd: 1947

మొజంజాహిరోడ్ మొజంజాహి మార్కెట్ వద్ద ప్రీమియర్ హోటల్ ఎదుట, హైదరాబాద్ ఫోన్: 52237

(Khan & Sons)

ఎల్లప్పుడు ఆకర్షించే అత్యధునాతనమైన నమూనాల

సూటింగులు షర్టింగులు

సాటిలేని అనేక రకములు గలవు

MOHANS MODERN WEAR

ABID ROAD. Next To Palace Talkies. HYDERABAD.1.

(A.A.)

టెండర్ నోటీసు

నెం. డి. ఆర్/1/72

వివిధ సైజుల కేసింగ్ పైపులు ఎమ్. ఎస్. ఇ. ఆర్.డబ్ల్యు. సరఫరాకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ స్పెసిఫికేషన్లు షెడ్యూల్స్, మేనేజింగ్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్, ఏ. సి. గార్డ్స్, హైదరాబాద్-4 నుండి రు. 10—50 రొక్కం లేదా బ్యాంకు డ్రాఫ్టుద్వారా చెల్లించి (హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌వారి పేర తీసుకొన్నబడి) 17—4—72 వరకు పొందవచ్చును. టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేదీ: 21-4-72.

మేనేజింగ్ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్, ఇన్‌తెఖాబ్ మంజిల్
10-2-3, ఏ. సి. గార్డ్స్, హైదరాబాద్-4.

ప్రజలను బానిసలుగా చేసే విదేశీసహాయాన్ని అంగీకరించబోము

బంగ్లాదేశ్ ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ ప్రజలను బానిసలుగా మార్చడానికి తోడ్పడే విదేశీ సహాయాన్ని స్వీకరించడానికి తాను సంసిద్ధంగా లేనని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజీబుర్‌రహమాన్ నిన్న ప్రకటించారు.

ఖుల్నా నుండి ఢాకా వెడుతూ జెస్సోర్ విమానాశ్రయంలో ఆగినప్పుడు షేక్ ముజీబుర్‌రహమాన్ అధికసంఖ్యాకులు హాజరైన బహిరంగసభలో ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు.

విదేశీసహాయంపై ఆధారపడకుండా, దేశ ఆర్థికవ్యవస్థ పునర్నిర్మాణానికి స్వదేశంలోనే వనరులు సమీకరించాలని ఆయన ప్రజలను ఉద్బోధించారు.

శాంతి భంగం కలిగించడానికి యత్నించే వారిని కనిపెట్టి ఉండాలని ప్రజలను కోరుతూ వ్యవసాయోత్పత్తి హెచ్చింపునకై సహకార వ్యవసాయం చేపట్టే రైతులకు ప్రభుత్వం సకలవిధాలా సహాయపడుతుందని ప్రధాని హామీఇచ్చారు.

పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తామని కూడా షేక్ ముజీబుర్‌రహమాన్ ప్రకటించారు.

ఖాదీ కమిషన్ పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (పి టి ఐ)

ఖాదీ, గ్రామీణపరిశ్రమల కమిషన్‌ను పునర్వ్యవస్థీకరించినట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు. గాంధీ శాంతిసంస్థకు చెందిన శ్రీ జి రామచంద్రన్‌ను దీనికి అధ్యక్షునిగా నియమించారు.

ఇంతకుపూర్వం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ యు ఎన్ ధేబర్ ఈ కమిషన్ ... సంవత్సరాలపాటు అధ్యక్షునిగా పనిచేశారు. పునర్వ్యవస్థీకరించిన కమిషన్‌లో భోలానాథ్ మండల్ సభ్యుడుగా శ్రీ సోమదత్ వేదాలంకార్ కార్యదర్శిగా ఉన్నారు.

బంగ్లాదేశ్‌కు ఆర్థిక సాంకేతిక సహాయానికి జపాన్ సంసిద్ధత

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌లో పునర్నిర్మాణ, పునరావాస కార్యక్రమాలకు ఆర్థిక సాంకేతిక సహాయంరూపంలో తోడ్పడడానికి జపాన్ సంసిద్ధంగా ఉన్నది.

బంగ్లాదేశ్‌లో పదిరోజుల పర్యటనకై నిన్న ఢాకావచ్చిన జపాన్ ప్రతినిధివర్గం నాయకుడు పైవిధంగా ప్రకటించారని బంగ్లాదేశ్ రేడియో తెలిపినది. జపాన్ ప్రతినిధివర్గంలో 11మంది సభ్యులు ఉన్నారు.

బంగ్లాదేశ్‌లో ఆర్థిక పునర్నిర్మాణమనే మహత్తర కృషిలో పాలుపంచుకోవాలని జపాన్ ... పునరావాస ... కై జపాన్ త్వరలో ... మంజూరు చేయబోతున్నదని ప్రతినిధివర్గ నాయకుడు చెప్పారు.

ఈ ప్రతినిధివర్గం కూలంకషంగా పరిశీలన జరిపి, బంగ్లాదేశ్‌లో సహాయ ... కార్యక్రమాలకు ... ప్రాధాన్యక్రమంతో రూపొందిస్తుంది.

సినీ గోయర్స్ ఆధ్వర్యాన ఫిలిం బ్యాలట్ నిర్వహణ

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఆంధ్ర ప్రదేశ్ సినీగోయర్స్ అసోసియేషన్‌వారు 1971లో విడుదలయిన తెలుగు చిత్రాలలో ఉత్తమమైనవాటిని ఎంపికకై ఫిలిం బ్యాలట్‌ను నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ బి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉత్తమ చిత్రంతోపాటు ఉత్తమనటి నటుడు, సహాయనటి, సహాయనటుడు దర్శకుడు, హాస్యనటి హాస్యనటుడు, విలన్ బాలనటులు, కథ కవి, ఫోటోగ్రాఫర్, సంగీతదర్శకుడు మేకప్‌మన్ ... ఉత్తమథియేటర్ ఎంపికచేస్తారు.

తెలుగు చిత్రాలు ప్రదర్శిస్తున్న జంటనగరాలలోని అన్నిథియేటర్లలో ఈ నెల 9న మొదటి ఆట సమయంలో బ్యాలట్ పేపర్లతోపాటు 1971లో విడుదలయిన తెలుగు చిత్రాల జాబితాను పంచిపెడతారు. యూనివర్సిటీలోనూ నగరంలోని మిగతా కళాశాలలలోనూ బ్యాలట్ పేపర్లు పంచుతారు.

ప్రథమ ద్వితీయతృతీయ చిత్రాలుగా ఎంపిక అయిన చిత్రాలను నిపుణుల సంఘానికి ప్రత్యేకంగా చూపిస్తారు.

ఈ క్రిందివారు ఈ సంఘంలో ఉన్నారు.

కోకాకోలా కంపెనీ డైరెక్టర్ లెఫ్టినెంట్ కర్నల్ డి సంజీవరావు, ఉస్మానియావిశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ శ్రీ ఎన్ నరోత్తమరెడ్డి, హైకోర్టు జడ్జి శ్రీ లోట లక్ష్మయ్య, పోలీస్ కమిషనర్ శ్రీ సలాంఖాన్, హైదరాబాద్ ఎగ్జిబిటర్ల సంఘాధ్యక్షుడు శ్రీ ఓమేశ్‌లాహోటి హైదరాబాద్ రాష్ట్ర ఫిలిం వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ ఎ కె. సెల్వరాజ్ హైదరాబాద్ ఫిలిం క్రిటిక్స్ సంఘాధ్యక్షుడు శ్రీ జి యస్. వరదాచారి, సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ ఆలిండియా రేడియో హైదరాబాద్ డైరక్టరు, రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘ అధ్యక్షుడు శ్రీ బి నాగేశ్వరరావు, న్యాయవాది శ్రీ ఎన్ మధుసూదనరాజ్.

చింతగుంటపాలెం వద్ద టూరిస్టు బస్సు ఢీకొనగా తొమ్మిదేండ్ల బాలిక మృతి

మచిలీపట్నం ఏప్రిల్ 2 (పి టి ఐ)

మచిలీపట్నం-విజయవాడ రోడ్డులో చింతగుంటపాలెంవద్ద మొన్న రాత్రి స్థానిక టూరిస్టు బస్సు తొమ్మిదేండ్ల బాలికను ఢీకొనటమూ తీవ్రంగా గాయపడిన ఆ బాలిక ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించటమూ సంభవించాయి.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి సాంబశివరావు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

4 నుండి కొత్తగూడెం పవర్ స్టేషన్ కార్మికుల నిరాహారదీక్ష

కొత్తగూడెం, ఏప్రిల్ 2 (పి టి ఐ)

చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారానికై ఈ నెల 4వ తేదీ ఉదయం నుండి కొత్తగూడెంలోని కేంద్ర కార్యాలయం ముందు నిరాహారదీక్ష ప్రారంభిస్తామని పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ "ఏ" స్టేషన్‌కు చెందిన ఐదువందల మంది కార్మికులు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు నోటీస్ ఇచ్చారు.

బొంబాయిలో విశ్వకర్మ మహాసభ సమావేశ సన్నాహాలు

హైదరాబాద్ ఏప్రిల్ 1

బొంబాయిలో మే నెల ఒకటవ తేదీన జరిగే మహారాష్ట్ర విశ్వకర్మ మహాసభకు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జ్ఞానీ జైల్‌సింగ్ ప్రారంభోత్సవం చేస్తారు.

శ్రీ నెలబాల సూర్యప్రకాశరావు (ఆంధ్ర) అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు పద్మాకర శివసాగర (పూనా) పరమానంద పాంచాల్ (ఢిల్లీ) ఎస్ ఎం ధాంకర్, బాబా సాహెబ్ (...పూర్) ఇతర ప్రముఖులు ... ప్రసంగిస్తారు.

ఈ సందర్భంగా అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

నిజామాబాద్ తపాలా శాఖ సిబ్బంది సంఘం

నిజామాబాద్, ఏప్రిల్ 2

అఖిలభారత తపాలా మూడవ తరగతి సిబ్బంది సంఘం, నిజామాబాద్ శాఖ 6వ వార్షిక సమావేశం ఇటీవల నూతన వైశ్య పాఠశాలలో జరిగింది. నిజామాబాద్ హెడ్ పోస్టాఫీస్ అకౌంటెంట్ ఎన్. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశానికి నిజామాబాద్ హెడ్ పోస్టుమాస్టర్ శ్రీ పటేల్‌వార్ ప్రారంభోత్సవం చేసారు. ఈ క్రింది వారిని కార్యవర్గ సభ్యులు, ప్రతినిధులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ గి యాదగిరి (బాలకొండ) ఉపాధ్యక్షులు: శ్రీ కె రాజలింగం (నిజామాబాద్), శ్రీ టి భూమ్ రావు (...పూర్). కార్యదర్శి: శ్రీ ఎ వెంకన్న (నిజామాబాద్), సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు కె. అనంతం (నిజామాబాద్), పరశురాములు (కామారెడ్డి) శ్రీరామ చౌదరి (గుండారం) రాజయ్య (పోలాయిపల్లి) కె. రణధీర్ (కిసాన్‌నగర్) ఎమ్ మల్హాల్ (నిజామాబాద్) ఆర్గనైజింగ్ కార్యదర్శులు: శ్రీ కె లింబాద్రి (నందిపేట), కోశాధికారి: శ్రీ ... కృష్ణమూర్తి (నిజామాబాద్) ... కోశాధికారులు: శ్రీ వి ... (నిజామాబాద్) శ్రీ ఎస్ మలయ్య (కామారెడ్డి గంజ్); ఆడిటర్: శ్రీ కె లక్ష్మీనారాయణ (నిజామాబాద్)

సర్కిల్, అఖిలభారత సమావేశాలకు ప్రతినిధులు: శ్రీయుతులు డి. యాదగిరి; ఎన్ కృష్ణారెడ్డి, ఎ వెంకన్న, పి. కృష్ణస్వామి

మరి 23 మంది సభ్యులు

రిసాలా అబుల్లాలో యువజన సంఘం

హైదరాబాద్ ఏప్రిల్ 2

ఉస్మాన్‌గంజ్ ప్రాంతంలోని రిసాలా అబుల్లాలో నూతనంగా యువజన సంఘమును స్థాపించి 1971-1972కిగాను సంవత్సరానికై ఈ క్రింది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు ఎల్. ఓంప్రకాష్; ఉపాధ్యక్షులు శివప్రసాద్ ఎమ్. బసవరాజు కె జంగారెడ్డి, ఎస్. శంకర్; ప్రధాన కార్యదర్శి సి రఘుపతిరావు, ప్రచార కార్యదర్శి టి ఆగిరావు సహాయకార్యదర్శులు టి శ్యామ్‌రాజ్, పి ప్రకాశ్, ... కోశాధికారి ఎ అర్జున్, కన్వీనర్ ఎమ్ వెంకటేశం.

సభ్యులు: కె సూర్యనారాయణ కె రామచందర్, ఎస్ మల్లికార్జున్, ఎస్ వెంకటయ్య, సి ప్రకాశ్‌రావు, బి దేవరాజ్, జి. ఆంజయ్య, పి. కాశీనాథ్, టి. కుశ్వంనాథమ్, కె వెంకటయ్య సి. విజయకుమార్, డి నర్సింగరావు, కె సిద్దేశ్వర్.

గంగపుత్ర సంఘం పక్షాన మంత్రి అంజయ్యకు సన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2

కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్యకు, విధానసభసభ్యుడు శ్రీ టి సత్యనారాయణకు బొల్లక్‌పూర్ గంగపుత్ర సంఘం పక్షాన సన్మానం జరిగింది.

శ్రీ ఎం ఎల్ దేవరాజ్ అధ్యక్షత వహించారు.

గంగపుత్ర జాతీయుల అభివృద్ధికై కృషిచేయవలసిందిగా కోరుతూ ఆయన మంత్రికి మెమొరాండం సమర్పించారు.

వికారాబాద్ కాలేజీలో గోష్ఠి

(ఆంధ్రభూమి విలేకరి)

వికారాబాద్ ఏప్రిల్ 2

వికారాబాద్‌లోని శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్, సైన్సు కళాశాలలో రాజకీయ విజ్ఞానశాస్త్ర శాఖ ఆధ్వర్యాన గత బుధవారం నాడు ఏర్పాటు చేసిన గోష్ఠికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ధర్మరావు అధ్యక్షత వహించారు. బి డి వో శ్రీ ఎమ్ సి నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసారు.

అంతకు ముందు రాజకీయ విజ్ఞానశాస్త్ర అధ్యాపకుడు శ్రీ ఎన్ హనుమంతరావు ముఖ్య అతిథి, అధ్యక్షులకు స్వాగతం చెప్పారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ పై శ్రీ ఎమ్. సి. నాయుడు ప్రసంగించారు.

శ్రీ హెచ్. డి. ద్వారకానాథ్ వందన సమర్పణ చేసారు.

సంస్కృత పరీక్ష యోగ్యతా పత్ర వితరణోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 2

వెంకట రమణనగర్‌లో శ్రీ సీతారామ కళ్యాణోత్సవ మండపము నందు "శిశు విద్యా మందిరము" పక్షాన నిర్వహిస్తున్న భాగ్యనగర్ సంస్కృత పాఠశాల నుండి భారతీయ విద్యాభవన్ వారి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతా పత్రములు సర్వ ప్రథమ ద్వితీయులుగా ఆయా పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి బహుమతులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రదానంచేసారు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ దివాకర్ల వేంకటావధాని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత వహించారు.

అంతకు ముందు మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి డాక్టర్ దివాకర్ల వేంకటావధాని ప్రభృతులను పూర్ణకుంభముతో వేదమంత్రయుక్తంగా స్వాగతం చెప్పారు.

ప్రార్థనానంతరం శిశు విద్యా మందిరం కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పి పాఠశాలఆశయములను వివరించారు. సంస్కృత విభాగ కార్యదర్శి శ్రీ కె వీరభద్రరావు నివేదిక సమర్పించారు.

సభాధ్యక్షుడు డాక్టర్ దివాకర్ల వేంకటావధాని ప్రసంగిస్తూ శ్రీ సీతారామ కళ్యాణోత్సవ సందర్భంగా దేవ భాష అయిన సంస్కృత పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి యోగ్యతా పత్రములు అందజేయుట చాలా ఉపయుక్తమైనకార్యక్రమమనిపలికి వాల్మీకి రామాయణ విశేషములను సంస్కృతభాషా ప్రాశస్త్యమును వివరించారు.

ఆంధ్రప్రదేశ్ మాధ్యమిక విద్యామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తిపాఠశాల కృషిని ప్రశంసించి విద్యార్థులకు బహుమతులు, యోగ్యతా పత్రములు అందచేసారు.

శిశు విద్యామందిర్ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. చంద్రశేఖరశాస్త్రి వందన సమర్పణ చేసారు.

ఇంజనీరింగ్ సర్వీసుల పరీక్షలకు అభ్యర్థుల వయఃపరిమితి హెచ్చింపు

యు.పి.ఎస్.సి. నిర్ణయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

1972లో యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ నిర్వహించే ఇంజనీరింగ్ సర్వీసుల పరీక్షలకు హాజరుకావటానికి వయః పరిమితి 25 సంవత్సరాలనుండి 30 సంవత్సరాలకు పెంచాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

షెడ్యూల్డుకులాలు తెగలవారికి మరి కొన్నివర్గాలకు ఈ వయః పరిమితిని మరి కొంత హెచ్చించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

వయః పరిమితి నిర్ణయంలో మార్పు ద్వారా పరీక్షలకు హాజరుకావటానికి అర్హతకల వారందరూ మరల దరఖాస్తులు పంపుకొనటానికి గడువును ఈనెల 24 వరకూ పొడిగించాలని కూడా యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ నిర్ణయించింది.

వేములవాడలో హనుమజ్జయంతి ఉత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, ఏప్రిల్ 2

వేములవాడలో హనుమజ్జయంతి సందర్భంగా గత నెల 29వ తేదీన శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం నిర్వహణలో పెక్కు చోట్ల ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీ రాజ రాజేశ్వరాలయం శ్రీ భీమేశ్వరాలయంలో ఉన్న వీరాంజనేయ విగ్రహానికి, ఉప్పుగడ్డ ... ఆంజనేయ దేవాలయంలోని విగ్రహాలను ఈసందర్భంగా అలంకరించి భజన సంకీర్తనలు జరిపారు.

ఉస్మానియా ఎమ్.ఏ. ఫైనల్ పరీక్షల తేదీలలో మార్పులు

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఉస్మానియా విశ్వ విద్యాలయం ఎమ్. కామ్ (ఫైనల్) ఎమ్ బి ఎ (ఫైనల్) ఎమ్ ఏ (ఫైనల్), సైకాలజీ, లింగ్విస్టిక్స్, జాగ్రఫీ పరీక్షలు పూర్వం ప్రకటించిన రీతిగానే ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభమౌతాయి. కాని ఇతర విషయాలలో ఎమ్ ఎ. (ఫైనల్) పరీక్షలు 17వ తేదీకి బదులుగా ఈనెల 28 నుండి ప్రారంభమౌతాయని విశ్వవిద్యాలయం పరీక్షా నిర్వహణ విభాగం విడుదల చేసిన ప్రకటన తెలియజేసింది.

ఎమ్ ఏ ఫైనల్ (సైకాలజీ, జాగ్రఫీ) ప్రాక్టికల్ పరీక్షల తేదీలు తదితర వివరాలు ఆయా శాఖల అధిపతులను సంప్రదించి తెలుసుకొనవచ్చును.

ఎమ్ ఎస్ సి. (ఫైనల్) స్టాటిస్టిక్స్, లెక్కలు పరీక్షలుకూడా ఈనెల 17 నుండి ప్రారంభం కావటానికి బదులు ఈనెల 28 నుండి ప్రారంభమౌతాయని ఆ ప్రకటన తెలియజేసింది.

కోహిర్ పాఠశాల వార్షికోత్సవం

కోహిర్, ఏప్రిల్ 2

మెదక్ జిల్లా, కోహిర్ గ్రామంలో ఇటీవల ఉన్నత పాఠశాల వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా విద్యాధికారి శ్రీ జోజోఫ్, సైన్స్ ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవంచేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి గ్రామ ప్రముఖులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఉపసర్పంచ్ తదితరులు హాజరయ్యారు.

పాఠశాల వార్షిక నివేదికను విద్యార్థి సంఘకార్యదర్శి మహమ్మద్‌పాషా చదివారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ. కమలాకరరావు విద్యార్థుల క్రమశిక్షణ విద్యావిధానములను వివరించారు.

జిల్లా విద్యాధికారి శ్రీ జోజోఫ్ పాఠశాల అభివృద్ధికి అభినందించారు.

ఆ తరువాత ఉర్దూలో శ్రీ ఎమ్ ఎ జబ్బార్ రచించిన "తప్పెవరిది" అనే నాటిక, బుర్రకథలు, ఏకపాత్రాభినయాలు ప్రదర్శించారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేసారు. కార్యదర్శి పాషా వందన సమర్పణ చేసారు.

ఆఫ్ఘనిస్తాన్‌కు చైనా వాణిజ్య ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

ఇరుదేశాలమధ్య సరుకుల వస్తుమార్పిడి ఒప్పందంపై సంతకాలు చేయడానికి చైనా నుండి విదేశ వాణిజ్యశాఖ ఉపమంత్రి నాయకత్వాన అధికారప్రతినిధివర్గం నిన్న కాబుల్ వచ్చిందని కాబుల్ రేడియో ప్రకటించినది.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అచ్చంపేట సమితిశాఖ

(ఆంధ్రభూమి విలేకరి)

అచ్చంపేట, ఏప్రిల్ 2

రాష్ట్రఉపాధ్యాయసంఘం అచ్చంపేట సమితిశాఖ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ ఆర్ దామోదరరావు అధ్యక్షతన జరిగింది. ఈ క్రిందివారు నూతన సంవత్సర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ ఎమ్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు: శ్రీ పి. సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శ్రీ ఎ చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి శ్రీ వి. పర్వతరెడ్డి ఆర్థిక కార్యదర్శి: శ్రీ ఎస్. ఎ కరీమ్

ఆర్థిక కమిటీ సభ్యులు శ్రీ ఎ రఘుమారెడ్డి శ్రీ సి. కృష్ణగోపాల్.

బంగ్లాదేశ్‌కు మరో 75లక్షల టన్నుల అమెరికా బియ్యం

వాషింగ్టన్, ఏప్రిల్ 2 (యు ఎన్.ఐ)

అమెరికా ప్రభుత్వం, బంగ్లాదేశ్‌కు అదనంగా 75వేల టన్నుల బియ్యాన్ని విరాళంగా అందజేస్తున్నట్లు అమెరికాకుచెందిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మొన్న ప్రకటించినది.

ఢాకాలోని ఐక్యరాజ్యసమితి సహాయక సంస్థకు 11కోట్ల రూపాయలు విలువచేసే ఈ బియ్యాన్ని అందజేస్తారు.

బొంబాయిలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంస్థ అధికారుల ఘెరావ్

జీతాలు నెల మొదటిరోజున చెల్లించాలని సిబ్బంది అభ్యర్థన

బొంబాయి ఏప్రిల్ 2 (యు. ఎన్ ఐ)

బొంబాయిలోని "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" సంస్థ సిబ్బంది నిన్న నెలమొదటి రోజున తమ జీతాలు చెల్లించాలనికోరుతూ సంస్థ ఉన్నతోద్యోగులను ఆరుగంటలకు పైగా ఘెరావ్ చేశారు.

జీతాలు సోమవారం తప్పకచెల్లిస్తామని యజమానులు హామీ ఇచ్చిన అనంతరం ఘెరావ్ రద్దు చేశామని సిబ్బంది సంఘం అధికార ప్రతినిధి తెలియజేశారు.

పడవలో దొంగరవాణా చేస్తున్న ధాన్యం స్వాధీనం

హైదరాబాద్, ఏప్రిల్ 2 (యు ఎన్.ఐ)

కృష్ణాజిల్లాలోని నాగాయలంకనుండి గుంటూరుజిల్లాలోని పెనుమూడి రేవునకు అక్రమంగా 95 బస్తాల ధాన్యాన్ని చేరవేస్తున్న ఒకబోటును గూఢచారిశాఖవారు మొన్న స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని పోలీసుశాఖ (గూఢచారి విభాగం) సూపరింటెండెంట్ శ్రీ జి గురునాథరావు తెలియజేశారు.

గత వారారంభంలో తూర్పు గోదావరి జిల్లాలోని ధవళేశ్వరంవద్ద పోలీసులు దాడి జరిపి అక్రమంగా రవాణాచేస్తున్న 225 బస్తాల బియ్యాన్నిస్వాధీనం చేసుకున్నారు.

కూచవరంలో శాస్త్రి యువజనసంఘం

గజ్వేల్, ఏప్రిల్ 2

మెదక్ జిల్లా గజ్వేల్ తాలూకా కూచవరంలో శాస్త్రి యువజన సంఘానికి ఇటీవల గ్రామ సర్పంచ్ శ్రీ కె ప్రకాశరావు ప్రారంభోత్సవం చేసారు.

యువకుల కర్తవ్యాన్ని వివరిస్తూ శ్రీ బొల్లెడి వెంటయ్య, శ్రీ ప్రకాశరావు ప్రభృతులు ప్రసంగించారు.

అధ్యక్షుడు: జె రాంచంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు: జె అంతిరెడ్డి, కార్యదర్శి: జె ఇంద్రసేనారెడ్డి, సహాయకార్యదర్శి: ఎస్ శ్రీరాంరెడ్డి, ఆటల కార్యదర్శి: జె. ప్రతాపరెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి: కె శ్రీనివాసాచార్యులు, కోశాధికారి: ఎ. ఈశ్వర్

గజ్వేల్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

గజ్వేల్, ఏప్రిల్ 2

గజ్వేల్‌లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం గత గురువారంనాడు జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శాసన సభ్యుడు శ్రీ జి. సైదయ్య మాటాడుతూ విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉండాలని దేశోద్ధరణకై కృషి చేయాలనీ సలహా చెప్పారు.

అంతకు ముందు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ముత్యంరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పి వార్షిక నివేదిక చదివారు. ఈ కార్యక్రమానికి ఆధునిక తెలుగు సాహిత్య రచయిత శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షత వహించారు

ఆతర్వాత ఏర్పాటుచేసిన కవి సమ్మేళనములో శ్రీయుతులు పి సాంబశివరావు, యు. పద్మనాభశర్మ, సూర్యనారాయణ శాస్త్రి మొదలైన కవులు తమ రచనలు చదివారు

పాఠశాల విద్యార్థులుబుర్రకథచెప్పారు.

గజ్వేల్ పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్. రంగారెడ్డి కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ ఎలారావు మొదలైన వారు ప్రసంగించారు

విద్యార్థులకు శ్రీఎమ్ రంగారెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ జి. నందీశ్వరెడ్డి వందన సమర్పణ చేసారు.

ఆంధ్రబ్యాంకు ఆఫీసర్ల సంఘం ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 2

తమహక్కుల రక్షణకై ఆంధ్రబ్యాంకు ఆఫీసర్లు ప్రత్యేకంగా ఒక సంఘాన్ని ఇటీవల ఏర్పాటు చేసుకున్నారు.

ఈ సంఘం గత ఫిబ్రవరి 26 నుండి అస్తిత్వంలోకివచ్చినది దీనిలో 170 మంది సభ్యులున్నారు.

అఖిలభారత బ్యాంకుసిబ్బందిసంఘంపై రాజకీయ నాయకుల, బయటివారి ప్రాబల్యం ఉన్నందున తాము ఈ సంఘాన్ని స్థాపించుకోవలసి వచ్చిందనిసంఘాధ్యక్షుడు శ్రీ వి శ్రీరామమూర్తి ప్రధాన కార్యదర్శి శ్రీ జి ఎం గాంధీ మొన్న ఇక్కడ పత్రికలవారితో అన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మెవల్ల ప్రజలకు ఏర్పడిన చిక్కు పరిస్థితుల నివారణకు ఆఫీసర్లు పనిలో చేరేట్టు కృషి చేస్తామని వారన్నారు.

బంగ్లాదేశ్‌లో మశూచి వ్యాధి కారణంగా 421 మంది మృతి

ఢాకా, ఏప్రిల్ 2 (యు ఎన్.ఐ.)

బంగ్లాదేశ్‌లోని ఐదుజిల్లాల్లో వ్యాపించిన మశూచి వ్యాధి కారణంగా ఇప్పటికి 421 మంది మరణించినట్లు అధికారప్రతినిధి తెలియజేశారు.

రంగపూర్, ఖుల్నా, బారిసాల్, ఫరీద్‌పూర్, జెస్సోర్‌లలో మశూచి వ్యాధి తీవ్రంగా వ్యాపించిందనీ మొత్తం 1204 మందికి ఈవ్యాధి సోకిందనీ అధికార వార్తలు తెలియజేశాయి.

ఈవ్యాధి సమస్యను పరిష్కరించటానికై ప్రపంచ ఆరోగ్యసంస్థ సహకారంతో బంగ్లాదేశ్ ప్రభుత్వం ఒక సమగ్ర పథకాన్ని ఏర్పాటు చేసిందనీ, ఈ పథకంలో 4వేల మందికిపైగా వైద్యశాఖ కార్యకర్తలు అనేకమంది డాక్టర్లు పని చేస్తున్నారనీ, అధికార వర్గాలవారు చెప్పారు.

మాల్టా ప్రధాని చైనా పర్యటన

టోక్యో ఏప్రిల్ 2 (ఎ పి)

ప్రధాని డామ్‌మింటాఫ్ నాయకత్వాన మాల్టా ప్రతినిధివర్గం నిన్న పెకింగ్ చేరినపుడు, చైనా విదేశాంగశాఖ అధికారితో సహా రెండు వేల మంది ప్రజలు స్వాగతం చెప్పారని నవచైనా వార్తా సంస్థ ప్రకటించినది.

మూలశంకకు త్వరగా నమ్మకమైన

హెడన్‌సా

విరేచనముతో చికిత్సను పొందండి -శస్త్రచికిత్స అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స, ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి ఔతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు. హెడెన్‌సా శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది—విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు. హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు సామర్థ్యంగా గుణాన్ని కలిగించి రక్త శంకలను ముడుపింపజేసి ఆరోగ్యకరమైన టిస్యూ రంధ్రాల ప్రవృద్ధికి సహకరిస్తుంది. గమనించండి మూలశంకలకు సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముమ్ముందు శస్త్రచికిత్స అవసర ముండదు!

హెడెన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

హెడన్‌సా మూలశంకకు

Bensons-2144 TEL

150 సంవత్సరాలనుండి: సంప్రదించండి డాక్టర్ మాలిక్ ఆర్ ఎమ్.పి.

మూలము, శక్తి, అన్నివిధములైన బలహీనతలకు నమ్మకంగాను ప్రత్యేకంగాను నయంచేయగల నిపుణులు, వైద్యవృత్తి 160 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి

సంప్రదించు వేళలు: ఉ 9-00 నుండి 1-00 గంట సా. 5-00 నుండి 8-00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ

మొదటి అంతస్తు వెంకటేశ్వర టాకీస్ పక్కన నారాయణగూడ, హైదరాబాద్-29 ఫోన్: 35401

(B.A.P.)

1,2 లేక 3 రూపాయలు మాత్రమే

రు 1, 2 లేక 3 రూపాయలు పెట్టుబడిపెట్టి విలువైన వస్తువులుతీసుకోండి రేడియోలు, ట్రాన్సిస్టర్లు స్టీల్ బీరువాలు, గాడ్‌రెజ్ కుర్చీలు, ... సోఫా-కమ్-బెడ్- గోడ గడియారాలు, వాచీలు, పవర్ కుకర్ లేక మీకు కావలసినవి ఏదయినాసరే

చేరడానికి ఆఖరు తేది 12-4-72

ముఖ్య గమనిక: సభ్యులందరూ తమ వాయిదా మొత్తాలను 12-4-72 సా॥ 4 గంటలదాకా చెల్లించగలరు

స్కీము సదుపాయాలు

1. వెంటనే ముందుగా సామాను ఇస్తాము.
2. వాయిదాలపై అదనంగా చార్జీలుండవు.

శాంతి ఎంటర్‌ప్రైజెస్

గవర్నమెంట్ రిజిస్టర్డ్ నెం 619, గాంధీబొమ్మవద్ద యూనివర్సిటీరోడ్, నారాయణగూడా. హైదరాబాద్-29.

(Khan & Sons)

రూబీ రబ్బర్ వర్క్స్ లి.,

రూబీనగర్ పి. ఓ. చంగనచ్చేరి, కేరళ

(నాణ్యత గల ట్రెడ్ మెటీరియల్స్, సైకిల్ టైర్లు మరియు ట్యూబులు మొ॥ తయారు చేయువారు)

తమ

విక్రయశాల

"రూబీ హౌస్" చాపల్‌రోడ్

(సేన్టీ బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా) హైదరాబాద్-1నందు

3-4-1972 సోమవారం

ప్రారంభ మగునని తెలుపుటకు సంతసించుచున్నారు

Ph: 57077 Gram: TYRERUBY

(A.V.)

కాలి-క్లాత్

మిల్స్ ధరల జాబితాపైన అసాధారణ తగ్గింపు

5% నుండి 30%

అనేక అత్యధిక నమూనాలు గలవు

కోఠి బస్‌స్టాండ్: హైదరాబాద్

కాలి-క్లాత్

రిటేల్ షోరూమ్

(స్టాకిస్టు: వలిరామ్ అండ్ కంపెని)

(H.A)

నేడే ప్రారంభం

3 ఏప్రిల్ 1972 ఉదయం 11-30 గం.

హీరా కార్పొరేషన్ వైన్ మర్చంట్స్

తాజ్‌మహల్ హోటల్ వద్ద సుల్తాన్‌బజార్, హైదరాబాద్

ఫోన్: 46139

ఆధునికంగా అమర్చబడిన

రిటేల్ వైన్ స్టోర్

లిక్కర్స్, వైన్, బీర్స్, బేబీ సునిత

మా మిత్రులు, శ్రేయోభిలాషులు, దీనినే వ్యక్తిగత ఆహ్వానంగా భావించి విచ్చేయ గోరుచున్నాము

(A.A.)

సుదర్శన్ ఎయిర్ కూల్డ్

హైదరాబాద్

3, 4, 5, 6 తారీఖులు

ఉదయం 11-30 గంటలకు

మొదటిసారి ఉదయం ఆటలు

ఉండమ్మా బొట్టు పెడతా

(కొత్త ప్రింటు)

తా: కృష్ణ జమున ధూళిపాళ నాగభూషణం సూర్యకాంతం

స్త్రీలకు ప్రత్యేక తరగతి రు 60 పైకలదు

కమల్ - హైదరాబాద్

3, 4, 5 తారీఖులు

ఉదయం 11-15 గం॥కు

అసాధ్యుడు

తా: కృష్ణ, కె ఆర్ విజయ ముక్కామల చంద్రమోహన్, చలం

బాలాజీ - ముషీరాబాద్

3, 4, 5, 6 తారీఖులు

ఉదయం 11-00 గం.

దక్షయజ్ఞం

ఎన్. టి. రామారావు, దేవిక, కన్నాంబ ఎస్. వి. రంగారావు

17వ సంయుక్త వారం

విజయలక్ష్మి - అమీర్ పేట

రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30

8వ సంయుక్త వారం

రామ్ దయాల్స
వారహా

ఈస్ట్మన్ కలర్ (పెదలకు మాత్రమే)

రోజూ: 3-15, 6-30, 9-30

లత **స్కైలైన్**

ఎయిర్ కూల్

ఆషా **సంగీత్**

ఎయిర్ కూల్ ఎయిర్ కండిషను

నేడే చూడండి

బుల్లెమ్మ బుల్లోడు

దర్శకత్వం - నాగాంజనేయులు

శ్రీ ఫిలింస్

జగత్ టాకీస్ - సైదాబాద్

రోజూ 3 ఆటలు: 2-30 6-15 9-30

హనుమాన్ - మహబూబ్ నగర్

శ్రీ ఫిలిమ్స్

రహత్

3 4 5 6 తారీఖులు

ఉదయం 10-30 గం॥కు

రాణీరత్నప్రభ

తా: ఎన్ టి రామారావు అంజలి రేలంగి గుమ్మడి సి యస్ ఆర్

సాగర్ - హైదరాబాద్

3, 4, 5 తారీఖులు

ఉదయం 11-30 గం॥కు

ఇద్దరు మొనగాళ్ళు

తా॥ కృష్ణ కాంతారావు వాణిశ్రీ కృష్ణకుమారి

సుధ - కాలిబండ

3 4 5 తారీఖులు

ఉదయం 11-30 గం॥కు

హంతకులొస్తున్నారు జాగ్రత్త

తా: రామకృష్ణ గీతాంజలి గుమ్మడి అంజలి చలం ప్రభాకరరెడ్డి

10వ సంయుక్త వారం

దర్శకత్వం: కె ఎస్ ఆర్ దాస్

రామకృష్ణ జ్యోతిలక్ష్మి హెలెన్ విజయశ్రీ జగ్గారావు

దీపక్ - హైదరాబాద్

శాయ్ - బొలారం

రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30

వి ఎస్ ఆర్ పిక్చర్స్ రిలీజ్

40వ సంయుక్త వారం

అమర్ **తాజ్ మహల్**

చిక్కడపల్లి మల్లేపల్లి

రోజూ: 2-30, 6-00, 9-30

మల్లికార్జున **రవీంద్ర**

మాన్వి నాగర్ కర్నూల్

నరసింహ - నాగార్జునసాగర్

— ప్రత్యేకాకర్షణ —

మద్రాసులో ప్రేమనగర్ శతదినోత్సవంలో తారాగణం సాంకేతిక నిపుణులు పాల్గొంటున్న చిత్రం ప్రదర్శించబడుచున్నది

నేడే చూడండి **నేడే చూడండి**

వి యస్ ప్రొడక్షన్స్

"బందిపోటు భయంకర్"

ఎమ్ జి రామచంద్రన్, జయలలిత, నంబియార్ నగేష్ మనోరమ

సంగం **రాజేశ్వర్**

హైదరాబాద్ సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30

వి. ఎస్ ఆర్. పిక్చర్స్ రిలీజ్

'పాకిస్తాన్ నుండి బెంగాలీల తరలింపు ఏర్పాటు'

ఐక్యరాజ్యసమితికి బంగ్లాదేశ్ విజ్ఞప్తి

ఢాకా, ఏప్రిల్ 2 (పిటిఐ)

పాకిస్తాన్‌లోని బెంగాలీలను బంగ్లాదేశ్‌కు తిరిగి చేర్చాలని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుస్సమద్ ఐక్యరాజ్యసమితికి విజ్ఞప్తి చేశారు

వారిని పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్‌కు తరలించే ఏర్పాటు సమితివారి రక్షణబాధ్యత స్వీకరించాలని శ్రీ సమద్ సమితికి విజ్ఞప్తి చేశారు

సమితి శరణార్థుల వ్యవహారాల కమిషనర్ ప్రిన్స్ సదరుద్దీన్ ఆగాఖాన్ శ్రీ సమదను కలుసుకున్న సందర్భంగా ఈ విజ్ఞప్తి చేయటం జరిగింది

విజయపురిలో కవి సమ్మేళనం

(ఆంధ్రభూమి విలేకరి)

విజయపురి ఏప్రిల్ 2

స్థానిక రంగనాథ రంగశాలలో యిటీవల కవి సమ్మేళనం జరిగినది సభకు శ్రీ శీలా వీర్రాజు అధ్యక్షత వహించారు కవి సమ్మేళనములో స్థానిక కవులు 20 మంది వరకు పాల్గొన్నారు

స్థానిక ఉన్నత పాఠశాల అధ్యాపకులు కవి పండితులు శ్రీ వారణాసి కోటేశ్వర శర్మ (కోటా, గార్ని సన్మానించారు

ఆ తరువాత శ్రీపాలపర్తి వేణుగోపాల్ అధ్యక్షతన శ్రీ కోట సుబ్రహ్మణ్య శాస్త్రి గారచే అష్టావధానం జరిగింది అనంతరం ఆయన సన్మానం జరిగింది

తొలుత శ్రీ నెల్లూరి కేశవస్వామి సభికులకు స్వాగతము పలికారు శ్రీ వి యస్ ఆర్ ఆంజనేయులు వందన సమర్పణ చేసారు.

జనగామ రిక్షా కార్మిక సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

జనగామ, ఏప్రిల్ 2

జనగామ 12వవార్డు యువజనసంఘం కార్యాలయంలో ఇటీవల మున్సిపల్ కౌన్సిలర్ చిన్నం యాదగిరి అధ్యక్షతన రిక్షా డ్రైవరు సమావేశమై పట్టణ రిక్షా యూనియన్ ఏర్పాటుచేసారు

దీనికి ఈ క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ చిన్నం యాదగిరి ఉపాధ్యక్షుడు పి మల్లేశం కార్యదర్శి యస్ యాదగిరి సహాయ కార్యదర్శి మహ్మద్ చోటేమియా కోశాధికారి పులి ఆగయ్య.

ప్రత్తి ఉత్పత్తిదారుల ప్రయోజనాల రక్షణకు కార్పొరేషన్ ఏర్పాట్లు

బొంబాయి ఏప్రిల్ 2 (యు ఎన్ ఐ)

ప్రత్తి పండించే రైతుల ప్రయోజనాలను కాపాడే కృషిలో భాగంగా ప్రత్తి వాణిజ్య కార్పొరేషన్ మార్చి నెలాఖరులోగా 70వేల బేళ్ళ ప్రత్తిని కొనుగోలు చేసినది కార్పొరేషన్ కొనుగోలు చేసిన ప్రత్తి ఖరీదు సుమారు తొమ్మిది కోట్ల రూపాయలు

కార్పొరేషన్ ఆధ్వర్యాన అన్ని రాష్ట్రాలలో ప్రత్తి కొనుగోలును గణనీయంగా అధికం చేశారని గుజరాత్‌లో 18 100 బేళ్ళ ప్రత్తి కొనడానికి ఏర్పాటు చేశారని కార్పొరేషన్ నిన్న జారీ చేసిన ప్రకటనలో చెప్పారు

ఆంధ్రప్రదేశ్‌లో ఆదోని గుంటూరుతో సహా మూడు కేంద్రాలలో కొనుగోలు కేంద్రాల స్థాపనకు ఏర్పాటు చేశారని ఆ ప్రకటనలో తెలిపారు

నిజామాబాద్‌లో ఉన్నతపాఠశాల వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్. ఏప్రిల్ 2

ఖలీల్‌వాడిలో ఉన్నత పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీకలెక్టర్ మాటాడుతూ ప్రభుత్వ ఉద్యోగకల్పనతో మాత్రమే విద్యాభ్యాసం చేయకుండా తాము సముపార్జించిన విద్య ఇతరులకు ఉపయోగపడే విధంగా చూడాలని క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయాలని విద్యార్థులకు సలహా చెప్పారు.

జిల్లా విద్యాధికారి శ్రీమతి బదున్నిసా బేగమ్, మున్సిఫ్ మెజిస్ట్రేట్ శ్రీ శ్రీనాథ్ రావు ఈ సందర్భంగా ప్రసంగించారు

అంతకుముందు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరామారావు వార్షిక నివేదిక చదివారు

విద్యార్థులకు జిల్లావిద్యాధికారి బహుమతులు పంచి పెట్టారు

ఆకాశవాణి

మంగళవారం 4-4-1972

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 నూతనముకావళి 6-45 వాద్యసంగీతం 6-55 పాడిపంట 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 గానసుధ 7-45 సంకీర్తనం 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8-20 కె ఎల్ల మందరాజు: వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

ప్రసారము

మ॥ 12-05 చిత్రసీమ 12-20 హిందీపాఠము 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 వాద్యగోష్ఠి 1-30 వనితావాణి 1-59 వాతావరణసూచన 2-00 ఆంగ్లములో వార్తలు 2-10 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 జీ మీ నా షి 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 వ్యవసాయదారులకు 6-50 గ్రామసీమలు 7-00 అనగ అనగా: కథానిక (పిల్లలకు) 7-05 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-30 లలిత సంగీతం 8-00 చిత్రగించవలెను 8-15 చిత్రసీమ 8-30 లయవిన్యాసం 8-45 నాటిక 8-45 హిందీలో వార్తలు (కడప మాత్రం) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 సూక్తల చిన సత్యనారాయణ 10-30 వాతావరణ సూచన జనగణమన, ప్రసారసమాప్తి

2-30 శ్రీలంక (హిందీ) 3.00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 యువవాణి హిందూస్తానీ సంగీతం 5-45 చిత్రసీమ 6-15 హిందీలో వార్తలు 6-10 రంగులరాట్నం 6-40 ఫిల్మిగానే 7-00 హిందీలో వార్తలు 7-02 నేటి కార్యక్రమం 7-05 కర్ణాటక సంగీతం 7-30 క్రీడారంగ సమీక్ష 8-00 హిందీలో వార్తలు 8-02 విరామ సంగీతం 8-15 ప్రసంగం (హిందీ) 8-25 హిందూస్తానీ సంగీతం 8-45 హిందీలో వార్తలు 9-00 ఫిల్మిగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 నైరంగ్ ఉర్దూలో కార్యక్రమం 10-30 జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం 6-40 ఈశ్వర అల్లా తేరేనాం 7-00 హిందీలో వార్తలు 7-02 విరామ సంగీతం యువవాణి 7.05 లలిత సంగీతం 7-20 పాశ్చాత్యసంగీతం 7-30 నేటి కార్యక్రమము 7-35 ఫిల్మిగానే 7-45 రేడియో కళాశాల 8-10 హిందూస్తానీ సంగీతం 8-25 చిత్రసీమ 8-50 ఉర్దూలో వార్తలు 9-00 శాస్త్రీయసంగీత్ 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 2-00 ఎస్. ఎస్. రతన్‌జంకర్ 2-10 హిందీలో వార్తలు 2-20 ఫిల్మిగానే

నాగార్జునసాగర్‌లో గుర్తుతెలియని శవం

(ఆంధ్రభూమి విలేకరి)

విజయపురి, ఏప్రిల్ 2

నాగార్జునసాగర్ రిజర్వాయరులో సుమారు 60 సంవత్సరాల వయస్సుగల గుర్తుతెలియని శవమును విజయపురి పోలీసులు మార్చి 29సాయంత్రమున కనుగొని శవపరీక్ష నిమిత్తం స్థానిక కమలానెహ్రూ ఆస్పత్రికి తీసికొనివచ్చారు

శవముమీద దెబ్బలుకాని, గుర్తులుగాని లేవని, స్నానము చేయుటకు నీళ్లలోదిగి యుండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు అతను నాగార్జునసాగర్ వచ్చిన యాత్రీకుడుగా భావించుచున్నారు

నాగార్జునసాగరు విమానాశ్రయముసమీపములో రోడ్డుమీద స్పృహలేకుండా పడి వున్న సుమారు 25సంవత్సరాల ప్రాయంగల ఒక యువకునిని విజయపురి పోలీసు ఆస్పత్రికి తీసికొనివస్తుండగా ఆయన దారిలో చనిపోయినాడు

అతనిబట్టలు వెదుకగా మాచర్లలోని జిల్లాకో-ఆపరేటివ్ ఎరువులడిపోలో ఎరువులుకొన్న ఒక బిలుమాత్రం వున్నది. ఆ బిల్లుపై 'పేక్ బాషా' అని పేరువున్నదని కాని శవము మాత్రం సాహెబ్ కాదని విజయపురి సర్కిల్ యిన్స్పెక్టర్ శ్రీసి వి జి ఆర్. మూర్తి తెలియజేసిరి

వెంకటరత్నంకు జనగామ మున్సిపల్ కౌన్సిల్ సంతాపం

(ఆంధ్రభూమి విలేకరి)

జనగామ, ఏప్రిల్ 2

దుండగుల కత్తిపోట్లకు గురిఅయి మృతిచెందిన విజయవాడ పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ చలసాని వెంకటరత్నంకు జనగామ మున్సిపల్ కౌన్సిల్ సంతాపం ప్రకటించింది.

గిద్దలూరు తాలూకాలో నీటి కొరత

(ఆంధ్రభూమి విలేకరి)

గిద్దలూరు ఏప్రిల్ 2

ఒంగోలు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు, గిద్దలూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఎం భాస్కరరెడ్డి ఒక ప్రకటనలో ఇలా తెలియజేశారు

గిద్దలూరు తాలూకాలో ప్రజల జీవన పరిస్థితులు నానాటికి దుర్భరమౌతున్నవి గడచిన రెండు సంవత్సరాలలోను అనావృష్టి మూలంగా పంట చేతికిరాక పొట్ట జరుగక పేద ప్రజానీకం కృష్ణా తుంగభద్ర డెల్టాలకు వలసపోతున్నారు ఇక్కడే వుండి చేసుకుందామన్నా అంటే పనులు లేవు కరువు నివారణ కార్యక్రమాలు తిరిగి కొనసాగిస్తే తప్ప వీరి ఇబ్బంది తీరేటట్లు లేదు పూర్తి అయిన పనుల తాలూకు బిల్లులు ఇంతవరకు చెల్లించకపోవడం విచారకరం

ఈతాలూకాలో రైతాంగం పరిస్థితికూడ అతి దయనీయంగావున్నది బలాధారాలన్నీ ఎండిపోతున్నవి వేరుశనగ, రాగి పుల్లి, చెరుకు పైరు వాడుబట్టి పోయినవి 800 ఎకరాల మేరకు వేసిన పంప తోటలు, ఎండిపోతూ చూస్తూ వుంటే హృదయం తరుక్కు పోతున్నది గత సంవత్సరం పొగాకు నాటిన రైతులు ఖర్చులు కూడ వెళ్ళక అప్పులపాలై పొగాకు వేయాలంటేనే భయపడుతున్నారు ఇది తెరుకుంటే ప్రభుత్వంవారు ఇచ్చేమన్న శిస్తు రెమిషన్ అప్పులలోనికి రాకపోగా నిర్బంధంగా శిస్తు వసూలు ప్రారంభించడం గోరు చుట్టుపై రోకటిపోటులాగా వుంది గత సంవత్సరంలోవలె ఈ సంవత్సరం కూడ అన్ని వర్గాల వారికి తక్కావీ ఋణాలు ఇస్తేతప్ప ఈగండం గడిచేట్టుగా లేదు

చౌకడిపోలు, ధాన్యం సరఫరా తగినంత లేక ఆకలిచావులు తప్పలేకపోతున్నాయి నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలంటుతున్నాయి

త్రాగు నీటి వసతి నానాటికి అధ్వాన్నమవుతున్నది బావులు లోతు చేయించుకొనడానికి మొదటి విడతగా కనీసం 50 వేల రూపాయలయినా కావాలని ప్రభుత్వానికి విన్నవించుకోగా, ఉదారంగా 9 వేల రూపాయలు మాత్రమే మంజూరు చేసింది బోర్లువేసి చేతిపంపులు అమర్చిన గ్రామాలు 30 దాకా వున్నవి పంపులు ప్రతి చోట చెడిపోయాయి మరమ్మతు అవసరమని ప్రభుత్వానికి నివేదిస్తే పలికే నాధుడు కనబడడం లేదు రిగు బావికి యంత్రాలు బిగించడానికి సాంకేతిక నిపుణుడు ఇదిగో వస్తున్నాడు అనడమే గాని వచ్చిన పాపాన పోలేదు కనీసం 10 గ్రామాలవారు ప్రతి దినం మైలుకు పైగా నడచి మంచినీరు తెచ్చుకోవలసివస్తున్నది ఈ తాలూకాలో 60 గ్రామాలలో మంచినీటిబావులు పూర్తిగా ఎండిపోయాయి ఈదారుణ పరిస్థితి నుండి ప్రజలను ఆదుకోవాలి అంటే అదనంగా కరవు పనులు వెంటనే ప్రారంభించాలి. బావులులోతు చేయించుకోడానికి అదనంగా నిధులు కేటాయించాలి తక్కావీ ఋణాలు ఇవ్వాలి శిస్తు వసూలు తక్కావి నిలుపుదల చేయాలి అని విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రంనుండి ఐదుగురు రోటేరియన్ల దళం అమెరికా పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2

ప్రజల రాయబారులుగా రాష్ట్రం నుండి ఐదుగురు యువ రోటేరియన్లు రెండు నెలలపాటు అమెరికాలో విద్యా పర్యటనకై బయలుదేరి వెడుతున్నారు

315వ రోటరీ జిల్లాకు చెందిన ఈ దళంలో సభ్యులుగా సికిందరాబాద్‌కు చెందిన శ్రీ వసంతరాయ్ సి వోరా, శ్రీ నిరంజన్ మాథుర్ శ్రీకాకుళానికి చెందిన శ్రీ ఎ వి కోటిరెడ్డి, విజయవాడకు చెందిన డాక్టర్ కోటరాజారావు రాజమండ్రికి చెందిన శ్రీ సి. వెంకటేశ్వరరావులు అమెరికా పర్యటనకై వెళ్ళనున్నారు

విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్ యార్డు కంట్రోలర్, విశాఖపట్నం రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు శ్రీ కె వై కృష్ణమూర్తి ఈ దళానికి నాయకులుగా వ్యవహరిస్తారు

ఈదళం కాలిఫోర్నియాలోని 528వ రోటరీ జిల్లాను సందర్శిస్తుంది

ఈ దళం సభ్యులు తమ పర్యటన ప్రారంభిస్తున్న సందర్భంగా నిన్న సాయంత్రం సికిందరాబాద్, హైదరాబాద్‌ల రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో సికిందరాబాద్‌లోని పెర్సిస్ హోటల్‌లో వీడ్కోలు సభ జరిగింది

రోటరీజిల్లా గవర్నర్ శ్రీ వి శ్రీనివాస్ శ్రీ జె డి ఇటాలియా శ్రీఉమామహేశ్వరరావు ఈ సభలో ప్రసంగించారు

హైదరాబాద్ రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ కె ఆర్ విఠల్, ఉత్తర హైదరాబాద్ రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ మిటవ, ఈ వీడ్కోలు సభకు హాజరైనారు

సికిందరాబాద్ రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ సి ఐ. గుప్త ఈ సభకు హాజరైనవారందరికీ స్వాగతం చెప్పారు శ్రీ మిటవ సభాంతరం వందన సమర్పణ చేశారు

విజయపురిలో కాలేజి వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

విజయపురి ఏప్రిల్ 2

స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి వార్షికోత్సవము ఇటీవల కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎమ్ కృష్ణమాచార్యులు జాతీయపతాకావిష్కరణతో ప్రారంభమైనది

ఈ సందర్భంగా జరిగిన సభకు సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎస్ వి ఎమ్ కృష్ణ అధ్యక్షత వహించారు

ముఖ్య అతిథులైన డాక్టర్ సి యస్ సుబ్బారావు (పీప్లు అడ్వైజర్, ఎన్ సి ఇ ఆర్ టి హైదరాబాద్) పాఠశాల సంచిక "తరంగిణి"ని ఆవిష్కరించారు.

డాక్టర్ సుబ్బారావు విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ విద్య అనగా కేవలం పుస్తక పఠనంకాదని శారీరక మానసిక ఆధ్యాత్మిక శక్తుల వికాసము అని అన్నారు నిత్య జీవితంలో జీవితాశయములను మనసులో ఉంచుకొని వానికి తగినట్లు ప్రవర్తించవలసినదిగా ఆయన విద్యార్థులకు సలహా చెప్పారు

శ్రీ ఎస్ వి. ఎమ్ కృష్ణ ఉపన్యాసమూ ప్రదానం చేసారు

అంతకుముందు విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎ లక్ష్మణరెడ్డి సభికులకు స్వాగతము చెప్పారు

సాంస్కృతిక కార్యక్రమముల తర్వాత శ్రీ ఎ కృష్ణారెడ్డి వందన సమర్పణ చేసారు

దీపక్

ఏప్రిల్ 3, 4, 5, 6 తేదీలు

రోజూ ఉ: 11-30

ఆత్మ గౌరవం

ఏ నాగేశ్వరరావు కాంచన, రాజశ్రీ, రేలంగి, గుమ్మడి

Prabhat

ఏప్రిల్ 3, 4, 5, 6 తేదీలు

రోజూ ఉ: 11-30 ఆట

మహామంత్రి తిమ్మరుసు

ఎన్ టి రామారావు, విజయలక్ష్మి దేవిక, గుమ్మడి, ప్రభాకర్‌రెడ్డి, ఎస్ వరలక్ష్మి

నేడే చూడండి

వరదరాజ ప్రొడక్షన్స్

రంగన్న శపథం

శివాజీగణేశన్, పద్మిని రాజశ్రీ

అలంకార్ - సికిందరాబాదు

రోజూ 2-30 6 00, 9.30.

శ్రీ ఫిలిమ్స్

అప్సర - లాల్‌దర్వాజ

3, 4, 5 తారీఖులు

ఉదయం 11.30 గంటలకు

శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న

కొత్త ప్రింటు

తా॥ పద్మనాభం, గీతాంజలి కృష్ణ వాణిశ్రీ

12వ సంయుక్త వారం



ప్రభాత్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30

లక్ష్మీ **వెంకటేశ్వర**

వరంగల్ సంగారెడ్డి

10వ సంయుక్త వారం

నిర్మాత దర్శకత్వం: ఎస్ ఎస్ బాలన్ సంగీతం: వి. కుమార్

జమున జగ్గయ్య రమాప్రభ నాగభూషణం, జయంతి

సుదర్శన్ **అంజలి**

హైదరాబాద్ సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-45 6-15 9-30 2.15, 6-15, 9-30

రామా - వరంగల్ **వెంకటలక్ష్మి** - ఖమ్మం

జెమిని రిలీజ్

విజయవంతమైన 5వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2-30, 6.00, 9.30

బసంత్ **చిత్రాణి** **శ్రీనివాస్**

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

రమేష్ **ప్రభాత్** **నటరాజ్**

నిజామాబాద్ ఖమ్మం మహబూబ్‌నగర్

గురువారం 6 ఏప్రిల్ ఉదయం ఆటతో ప్రారంభం

కన్నుల పండువైన నృత్యాలు శ్రావ్యమైన సంగీతంతో నిండిన చిత్రం

హరికృష్ణా మూవీస్

రాజ్ మహల్

దర్శకత్వం: హరినారాయణ సంగీతం: టి.వి.రాజు

కృష్ణ, కృష్ణంరాజు, విజయలలిత, జ్యోతిలక్ష్మి, జయకుమారి, నాగరాజ్ రావు, కె వి. చలం, రామదాసు



సాగర్ **రీగల్** **అప్సర**

హైదరాబాద్ ఖైరతాబాద్ లాల్‌దర్వాజ

మినర్వా - సికిందరాబాద్

— శ్రీ శారద ఫిలిమ్స్ రిలీజ్

నిర్మాత-దర్శకత్వం: బి. హరినారాయణ కథ-స్క్రీన్‌ప్లే: బి.వి.కృష్ణమూర్తి

Printed by K. R. Pattabhiram B.A for the Proprietor of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E., Editor Gora Sastry